ఈనాటి

# తెలుగోడు

PRGI-NO-APTEL/25/A2739

EENAATI TELUGODU... Telugu Daily

https://www.eenaatitelugodu.com



సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +




మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...

బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715



సంపుటి-1 | సంచిక -74 | శనివారం 13 డిసెంబర్ 2025 | పేజీలు - 8 | వెల - రూ.. 5


# ఐటీకి ప్రాధాన్యం

## డబుల్ ఇంజన్‌తో రాష్ట్రంలో అభివృద్ధి

## కాగ్నిజెంట్ తాత్కాలిక కార్యాలయం ప్రారంభంలో లోకేశ్



**విశాఖపట్నం, డిసెంబర్ 12 :**

ఏపీ ప్రభుత్వం ఐటీకి ప్రాధాన్యం ఇస్తోందని ఐటీ మంత్రి నారా లోకేష్ అన్నారు. శుక్రవారం నాడు రుషికొండ ఐటీ పార్క్‌లోని హిల్-2పై మహతి ఫిన్టిక్ భవనంలో కాగ్నిజెంట్ తాత్కాలిక కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ చెప్పినట్లు డబుల్ ఇంజన్ సర్కార్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతోందని (మిగతా 2లో)







# అద్భుతాలు సాధ్యం

- విజన్‌తో ముందుకెళ్తున్నాం అద్భుతాలు సాధిస్తున్నాం..
- అద్భుత ఐటి నగరంగా విశాఖ అభివృద్ధికి కృషి..
- గూగుల్ తదితర కంపెనీల రాకతో మారుతున్న ముఖచిత్రం..
- కాగ్నిజెంట్ విశాఖ క్యాంపస్ శంకుస్థాపనలో సిఎం చంద్రబాబు..

**విశాఖపట్నం, డిసెంబర్ 12 :**

ఒక విజన్‌తో ముందుకెళ్తూ.. అద్భుతాలు సాది ,స్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విశాఖపట్నంలో కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్‌కు ఐటీ మంత్రి లోకేశ్, ఆ సంస్థ ప్రతినిధులతో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు. కాగ్నిజెంట్, సత్వా సంస్థతో పాటు మరో ఏడు ఐటీ సంస్థలకు భూమిపూజ చేశారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. నాలెడ్జ్ ఎకానమీ, టెక్నాలజీకి విశాఖపట్నం కేంద్రంగా మారబోతోందని చెప్పారు. ఎకనమిక్ రీజియన్ కింద నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. కాగ్నిజెంట్‌కు భారత్‌లో (మిగతా 2లో)

## మహిళా అంధుల క్రికెటర్లకు పవన్

# అభినందనలు

## ఒక్కొక్కరికి 5లక్షల చొప్పన చెక్కుల అందచేత..శిక్షకులకు 2లక్షలు

**అమరావతి, డిసెంబర్ 12 :**

ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత మహిళల అంధుల క్రికెట్ జట్టుతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. మహిళా అంధ క్రికెటర్లు సాధించిన విజయం దేశానికే గర్వకారణమన్నారు. శుక్రవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో క్రికెటర్లు, శిక్షకులు, సహాయక సిబ్బందితో డిప్యూటీ సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రపంచ కప్ సాధించిన క్రికెటర్లను అభినందించిన పవన్.. ఒక్కో క్రికెటర్‌కు రూ.5 లక్షల చొప్పున, శిక్షకులకు రూ.2 లక్షలు చొప్పున చెక్కులు అందించారు. ప్రతి మహిళా (మిగతా 2లో)



# బస్సు ప్రమాదం

- లోయలో పడ్డ బస్సు..
- పదిమంది దుర్మరణం..
- చింతూరు ఆస్పత్రికి క్షతగాత్రుల తరలింపు..
- సిఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం..
- క్షతగాత్రులను పరామర్శించిన మంత్రి మండిపల్లి..



**అల్లూరిజిల్లా, డిసెంబర్ 12 :**

అల్లూరి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. అల్లూరి సీతా రామరాజు జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. చిత్తూరు జిల్లాకు చెందిన ఓ ప్రైవేటు బస్సు అదుపు తప్పి లోయలో పడింది. ఈ ప్రమాదంలో పదిమంది (మిగతా 2లో)

# ప్రధాని దిగ్భ్రాంతి

- మృతుల కుటుంబాలకు 2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటన..
- పదిమంది మృతి చెందగా 20మందికి తీవ్ర గాయాలు..
- మెరుగైన చికిత్సలు చేయించాలి ఆదేశం..
- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి..
- ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన పవన్, మంత్రులు..



**అల్లూరిజిల్లా, డిసెంబర్ 12 :**

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం తులసిపాకలు ఘాట్ రోడ్‌లో జరిగిన ప్రమాదంలో 10 మంది మృతిచెందగా.. 20మందికి తీవ్ర గాయాల య్యాయి. ఈ ప్రమాదంలో మృతిచెందిన వారి వివరాలను అధికారులు వెల్లడించారు. అల్లూరి జిల్లా బస్సు ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిగ్భ్రాంతి (మిగతా 2లో)

# కేంద్ర మాజీ మంత్రి శివరాజ్ పాటిల్ మృతి

- 1991 నుంచి 1996 వరకు లోక్‌సభలో 10వ స్పీకర్‌గా బాధ్యతలు ..
- 2004-2008 వరకు కేంద్ర హోంమంత్రిగా...
- ఎమ్మెల్యే, ఎంపీ, కేంద్ర మంత్రితో సహ అనేక హోదాల్లో సేవలు..
- సీనియర్ కాంగ్రెస్ నేత మృతిపై ప్రధాని దిగ్భ్రాంతి..

**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 12 :**

కేంద్ర మాజీ మంత్రి, లోక్‌సభ మాజీ స్పీకర్, కాంగ్రెస్ సీనియర్ నేత శివరాజ్ పాటిల్ (90) అనారోగ్యంతో కన్నుమూశారు. మహారాష్ట్ర లాతూర్‌లోని నివాసంలో ఆయన తుదిశ్వాస విడిచారు. శివరాజ్ పాటిల్ లాతూర్ నుంచి ఏడుసార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1935లో జన్మించిన పాటిల్.. మున్సిపల్ కౌన్సిల్ చీఫ్‌గా తన రాజకీయ జీవితాన్ని ఆరం భించారు. 1991 నుంచి 1996 వరకు లోక్‌సభలో 10వ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2004-2008 వరకు కేంద్ర హోంమంత్రిగా ఉన్నారు. పంజాబ్ గవర్నర్‌గా, చండీగఢ్ కేంద్ర పాలిత ప్రాంతం అడ్మినిస్ట్రేటర్‌గా కూడా సేవలందించారు. పలు కీలక బాధ్యతలు నిర్వర్తించిన శివరాజ్ పాటిల్ శుక్రవారం ఉదయం కన్నుమూశారు. కాంగ్రెస్ సీనియర్ నేత శివరాజ్ పాటిల్ మరణం తనను కలచివేసిందని ప్రధాని మోదీ అన్నారు. (మిగతా 2లో)



# కర్నాటకలో వేడెక్కుతున్న విందు రాజకీయాలు

- ఎమ్మెల్యేలతో డికె శివకుమార్ డిన్నర్..
- సిఎం పదవి కోరుకుంటున్న డికె ఎత్తులు..
- అంతకు మించి సిద్ధు పైఎత్తులు..
- 30 మందికి పైగా ఎమ్మెల్యేలతో డిన్నర్ మీట్..
- బిజెపి నుంచి బహిష్కరణకు గురైన ఎమ్మెల్యేలు కూడా..

**బెంగుళూరు, డిసెంబర్ 12 :**

కర్ణాటక రాజకీయాలు కొన్ని నెలలుగా చర్చ నీయాంశమవుతున్నాయి. సిఎం పదవి కోరు కుంటున్న డికె శివకుమార్ ఎత్తులు వేస్తున్నారు. అంతకు మించి అన్నట్లు సిద్దరామయ్య కూడా పావులు కదుపుతున్నారు. దీంతో ఇప్పుడు ఈ ఇద్దరి రాజకీయం హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దిల్లీ పర్యటనలు, బ్రేక్‌ఫాస్ట్ మీట్‌లు వార్తల్లో నిలుస్తున్నాయి. ఇప్పుడు డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ విందు రాజకీయం చేశారు. గురువారం రాత్రి 30 మందికి పైగా ఎమ్మెల్యేలతో కలిసి శివకుమార్ డిన్నర్ చేశారు. వారిలో కొందరు మంత్రులు కూడా ఉన్నారని, కాంగ్రెస్ నేత ప్రవీణ్ ఫామ్‌హౌస్‌లో ఈ మీటింగ్ జరిగిందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. భాజపా నుంచి బహిష్క



రణకు గురైన ఎమ్మెల్యేలు ఎస్‌టీ సోమశేఖర్, శివరామ్ హెబ్బర్ కూడా ఈ డిన్నర్‌కు వచ్చినట్లు పేర్కొన్నాయి. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కొందరు మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలతో కలిసి ఒకరోజు ముందు ఇలాంటి డిన్నర్‌లోనే పాల్గొనడం గమనార్హం. వారికి బెళగావి నార్త్ (మిగతా 2లో)

# నువ్వు చచ్చిపో..సెలవిస్తారు

- విద్యార్థిని అవమానించిన అధ్యాపకురాలు...
- ఇంటర్ విద్యార్థి ఆత్మహత్యా యత్నం..
- తోటి విద్యార్థుల ముందు అవమానించారనే ఆత్మహత్యాయత్నం..
- ప్రాణాపాయ స్థితిలో విద్యార్థి ఆసుపత్రిలో చికిత్స..
- అవమానాలు, మానసిక ఒత్తిడి తట్టుకోలేకే విద్యార్థి ఆత్మహత్యా ప్రయత్నం...
- విద్యార్థి తల్లిదండ్రుల ఆరోపణ



**తిరుపతి, డిసెంబర్ 12 :**

'నువ్వ చచ్చిపో.. చచ్చిపోతే కాలేజీకి ఒక్కరోజైనా సెలవు ఇస్తారంటూ' అవమా నించడంతో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన ఘటన తిరుపతిలో చోటు చేసుకుంది. కుప్పంకు చెందిన విద్యార్థి జస్విన్ తిరుపతి ఎన్‌ఆరి కాలేజీలో బైపీసీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈ క్రమంలో డిసెంబర్ 10వ తేదీన ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. ప్రస్తుతం అతను ఆసుపత్రిలో ప్రాణాపాయ పరిస్థితిలో చికిత్స పొందుతున్నాడు. అయితే, జస్విన్ ఆత్మహత్యా యత్నానికి కాలేజీ అధ్యాపకులే కారణమని అతని కుటుంబ సభ్యులు తెలిపారు. (మిగతా 2లో)

# వ్యక్తిగత హక్కులను కాపాడండి

- తన వ్యక్తిత్వ హక్కును ఉల్లంఘించేలా వ్యవహరిస్తున్నారంటూ ఢిల్లీ హైకోర్టులో పవన్ పిటీషన్..
- తన అనుమతి లేకుండా ఏఐతో తన ఫోటోలు మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పెట్టడంపై అభ్యంతరం..
- కంటెంట్‌ను తొలగించాలని కోర్టు అభిప్రాయం.. తదుపరి విచారణకు డిసెంబర్ 22కు వాయిదా..



**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 12 :**

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. సోషల్ మీడియా వేదికగా తన వ్యక్తిత్వ, హక్కులను ఉల్లంఘించేలా వ్యవహరిస్తున్నారని అంటూ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఆ పోస్టుల కారణంగా తన వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం వాటిల్లుతుందని పిటిషన్‌లో పేర్కొన్నారు. పవన్ కల్యాణ్ తరపున సీనియర్ న్యాయవాది సాయి దీపక్ పిటిషన్ దాఖలు చేశారు. వారం రోజుల్లో ఉల్లంఘనకు సంబంధించిన వివరాలను సమర్పించాలని కోర్టు ఆదేశించింది. జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన వ్యక్తిత్వ హక్కులు కాపాడాలని ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన అనుమతి లేకుండా (మిగతా 2లో)

# బస్సు ప్రమాదం



(మొదటి పేజి (తరువాయి)

వరకు మృతి చెందినట్లు సమాచారం. చింతూరు నుంచి మారేడుమిల్లి వెళుతున్న బస్సు ఘాట్‌రోడ్డు వద్ద అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లింది. ఘటనాస్థలి వద్ద ప్రయాణికులు హాహాకారాలు మిన్నంటాయి. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో నిండుగా ప్రయాణికులున్నారు. భద్రాచలంలో ఆలయ దర్శనం చేసుకొని అన్నవరానికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు స్థానికుల సాయంతో మృతదేహాలను బస్సు నుంచి వెలికితీశారు. గాయపడిన వారిని వెంటనే చింతూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. 3 అంబులెన్సులు, 5 పోలీసు వాహనాలతో సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ఈ బస్సు ప్రమాదం కారణంగా ఆ ప్రాంతంలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అనేక వాహనాలు ఘాట్ రోడ్డులో నిలిచిపోయినట్టు సమాచారం. ప్రమాదానికి గురైన వారందరు చిత్తూరు జిల్లావాసులని అధికారులు వెల్లడించారు. ప్రయాణికుల్లో దాదాపు అందరు వృద్ధులు అని వివరించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో 30 మంది బస్సులో ఉన్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం తులసిపాకలు ఘాట్ రోడ్‌లో చోటుచేసుకున్న బస్సు ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భద్రాచలం నుంచి అన్నవరం వెళుతున్న ప్రైవేటు బస్సు లోయలో పడిన ఘటనలో పలువురు మృతి చెందడంపై సీఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. బస్సు ప్రమాదం, క్షతగాత్రులకు అందుతున్న సాయంపై అధికారులతో మాట్లాడారు. బస్సులో మొత్తం 35 మంది ప్రయాణీకులు ఉన్నారని, పలువురు మృతి చెందగా గాయపడిన వారిని చింతూరు ఆసుపత్రికి తరలించామని అధికారులు ముఖ్యమంత్రి తెలియజేశారు. ద్రాచలం సమీపంలో తులసిపాక వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదం పట్ల సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. మరణించినవారికి తీవ్ర సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. బాధితులకు అండగా సిపిఎం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించాలని స్థానిక నాయకత్వాన్ని, కార్యకర్తలను కోరారు. ప్రభుత్వం తక్షణం సహాయం అందించి క్షతగాత్రులను, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రధాని దిగ్భ్రాంతి

(మొదటి పేజి (తరువాయి)

వ్యక్తం చేశారు. ఈ బస్సు ప్రమాదంలో ప్రాణనష్టం సంభవించడం చాలా బాధాకరమని తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో బాధితులు, వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 ఎక్స్ గ్రేషియా పీఎంఎన్‌ఆర్‌ఎఫ్ నుంచి ఇస్తున్నామని తెలిపారు. ఈ దుర్ఘటనలో 10 మంది దుర్మరణం పాలయ్యారని తెలిసి చింతిస్తున్నానని వివరించారు. ఈ ప్రమాదం జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వాన్ని ప్రధాని మోదీ కోరారు. బస్సు ప్రమాదంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. ఈ బస్సు లోయలోపడి ప్రయాణికులు దుర్మరణం చెందడం బాధాకరమని పేర్కొన్నారు. బస్సు లోయలో పడిన దుర్ఘటనలో 10 మంది దుర్మరణం పాలయ్యారని తెలిసి చింతిస్తున్నానని తెలిపారు పవన్ కల్యాణ్. ప్రమాదంపై కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో బస్సు.. లోయలో పడి పలువురు యాత్రికులు మృతిచెందడం చాలా బాధాకరమని తెలిపారు. భద్రాచలం నుంచి అన్నవరం వెళ్తుండగా ఈ ప్రమాదం జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వాన్ని కోరారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మరణించిన వారి ఆత్మ శాంతించాలని భగవంతుడును ప్రార్థిస్తున్నానని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మారేడుమిల్లి బస్సు ప్రమాద ఘటనా స్థలానికి హుటాహుటిన బయలుదేరి వెళ్లారు హోం మంత్రి. ప్రైవేటు బస్సు లోయలో పడి యాత్రికులు దుర్మరణం చెందడంపై విచారం వ్యక్తం చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు హోం మంత్రి అనిత. బస్సు ప్రమాదంపై మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రైవేటు బస్సు లోయలో పడి యాత్రికులు మృతిచెందిన వార్త తన మనసును తీవ్రంగా కలిచి వేసిందని తెలిపారు. గాయపడిన వారికి అవసరమైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

# అంధుల మహిళా క్రికెటర్లకు వపన్ అభినందనలు



(మొదటి పేజి (తరువాయి)

క్రికెటర్‌కు పట్టు చీర, శాలువాతో పాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీతో కూడిన బహుమతులను అందించి సత్కరించారు. అనంతరం డిప్యూటీ సీఎం పవన్ మాట్లాడుతూ.. అంధ క్రికెటర్ల ప్రాక్టీస్ కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని.. అన్ని విధాలా అండగా నిలవాలని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తోందని తెలిపారు. మహిళా క్రికెటర్లు తెలిపిన అంశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ప్రపంచ కప్ గెలిచిన జట్టులో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారిణులు దీపిక (జట్టు కెప్టెన్), పాంగి కరుణా కుమారి ఉండటం సంతోషంగా ఉందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ఇక ఈ సమావేశంలో భాగంగా జట్టు కెప్టెన్ దీపిక తమ గ్రామ సమస్యలను ఉపముఖ్యమంత్రికి దృష్టికి తీసుకెళ్లారు. తమ గ్రామానికి రహదారి సౌకర్యం కావాలని దీపిక విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన పవన్.. ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన క్రికెటర్ కరుణ కుమారి చేసిన విజ్ఞప్తులపైనా తక్షణమే చర్యలు ప్రారంభించాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు.

# అద్భుతాలు సాధ్యం



(మొదటి పేజి (తరువాయి)

ఐదు సెంటర్లు చెన్నై, హైదరాబాద్, పుణె, బెంగళూరు, కోల్‌కతాలో ఉన్నాయి. హెల్త్ సైన్సెస్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ప్రొడక్ట్స్ అండ్ రిసోర్సెస్ రంగాల్లో ముందున్నారు. భారత్ నుంచే 2,41,500 మంది కాగ్నిజెంట్ సంస్థకు పనిచేస్తున్నారు. వీరిలో దాదాపు 80 శాతం మంది భారతీయులే. సంస్థ చీఫ్ కూడా మన దేశానికి చెందిన వ్యక్తే.. అదీ మన భారతీయుల శక్తి. ఒకవైపు సముద్రం, మరోవైపు కొండలతో అందంగా ఉండే ప్రాంతం విశాఖపట్నం. త్వరలో ఇక్కడికి మెట్రో కూడా వస్తుంది. అన్ని విధాలుగా అనుకూలమైన నగరమిది. ఒక విజన్‌తో ముందు కెళ్తున్నాం.. అద్భుతాలు సాధిస్తున్నాం అని చంద్రబాబు అన్నారు. కాగ్నిజెంట్ పెట్టుబడులతో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఐటీ సంస్థల పెట్టుబడులతో విశాఖకు మరింత వెలుగు వచ్చిందని చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేవారికి అన్ని సదుపాయాలు కల్పిస్తున్నాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మారాం. రాయితీ ప్యాకేజీపై నిన్నటి మంత్రివర్గంలో కూడా చర్చించాం. మౌలిక సదుపాయాల కల్పనలో ఒక అడుగు ముందున్నాం. రియల్‌టైమ్‌లో కార్యకలాపాలు ప్రారంభం కావడమే మాకు కావాల్సింది. గత 18 నెలల నుంచి అనేక సంస్థలు పెట్టుబడులకు ముందుకొచ్చాయి. వాటికి వెంటనే భూ కేటాయింపులు జరుగుతున్నాయి. జాప్యం లేకుండా అన్ని అనుమతులు మంజూరు చేస్తున్నాం. విజనరీ సీఎం చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడం అదృష్టం'అని లోకేశ్ అన్నారు. విశాఖలోని కాపులుప్పాడ ఐటీ హిల్స్‌లో ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం శంకుస్థాపన చేశారు. దాదాపు 8,000 మంది ఉద్యోగులు పనిచేసేలా అత్యాధునిక వసతులతో క్యాంపస్ నిర్మాణం జరుగనుంది. మొత్తం రూ.1,583 కోట్ల పెట్టుబడితో 2033 నాటికి 3 దశల్లో కాగ్నిజెంట్ టెక్నాలజీస్ క్యాంపస్ పూర్తి కానుంది. 2026 నాటికి మొదటి దశ నిర్మాణం పూర్తి చేసుకోనుంది కాగ్నిజెంట్. అప్పటి వరకు అద్దె కార్యాలయంలో కార్యకాలపాలను ఆ సంస్థ కొనసాగించనుంది. ప్రధానంగా ఏఐ, మెషీన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజినీరింగ్, క్లౌడ్ సొల్యూషన్స్ వంటి ఆధునిక సాంకేతిక రంగాలపై కాగ్నిజెంట్ దృష్టి సారించింది. కాగ్నిజెంట్‌తో పాటు మరో 8 ఐటీ సంస్థలకు కూడా విశాఖలో క్యాంపస్‌ల ఏర్పాటుకు భూమి పూజ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, విశాఖ ఎంపీ భరత్, కాగ్నిజెంట్ సీఈవో రవి కుమార్ పాల్గొన్నారు. త్వరలోనే విశాఖ నుంచి టెక్ తమ్మిన, సత్వ డెవలపర్స్, ఇమాజిన్నోవేట్ టెక్ సొల్యూషన్స్ ఇండియా, ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్, మదర్సన్ టెక్నాలజీస్, క్వార్ట్జ్ టెక్నోసాఫ్ట్, ఏసీఎన్ హెల్త్ కేర్ ఆర్సీఎం సర్వీసెస్, నాన్రెల్ టెక్నాలజీస్ సంస్థలు తమ కార్యకలాపాలను ప్రారంభించనున్నాయి. సంస్థల ద్వారా రాష్ట్రానికి రూ. 3,740 కోట్ల పెట్టుబడులు, దాదాపు 41,700 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. గూగుల్ రాకతో ఇప్పటికే డేటా సిటీగా విశాఖ ఎదుగుతోంది. కాగ్నిజెంట్, టీసీఎస్ వంటి సంస్థలు ప్రారంభించడంతో విశాఖ వైపు ప్రముఖ ఐటీ కంపెనీల చూపు పడింది. ప్రస్తుతం విశాఖలో 150కి పైగా టెక్ కంపెనీల కార్యకలాపాలు సాగుతున్నాయి. రాష్ట్రంలో ఐటీ నిపుణులకు విస్తృతంగా అవకాశాలు పెరిగాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ 18 నెలల్లో ఒక్క విశాఖలోనే రూ.1.34 లక్షల కోట్ల భారీ పెట్టుబడులు వచ్చాయి.

# కాంగ్రెస్ ఇలాఖాలో బిఆర్ఎస్ గెలుపు

**హైదరాబాద్, డిసెంబర్ 12 :**

వేలం పాటల ఏకగ్రీవాల్లో కాంగ్రెస్ పార్టీ బలంగా కనిపించినా.. ప్రజాక్షేత్రంలో మాత్రం గులాబీ పార్టీ పలుస్థానాల్లో సత్తా చూపింది. హోరాహోరీగా సాగిన తొలి విడత గ్రామ పంచాయితీ ఎన్నికల్లో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అధికార కాంగ్రెస్ పార్టీకి ముచ్చెమటలు పట్టించారు. గులాబీ సైన్యం పోటీచేసిన ప్రతి పంచాయతీలో పోటీ నువ్వా-నేనా అన్నట్టు సాగింది. సంఖ్యాపరంగా కాంగ్రెస్ పార్టీకి పంచాయితీల సంఖ్య కొద్దిగా మెరుగ్గా ఉన్నట్టు కనిపించినా.. ఆ పార్టీకి గ్రామాల్లో 56శాతం వ్యతిరేక ఓట్లు పడ్డట్టు ఎన్నికల ఫలితాలను బట్టి తెలుస్తున్నది. సూర్యాపేట జిల్లా లింగంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించారు. మేజర్ గ్రామ పంచాయతీకి బీఆర్ఎస్ బలపరిచిన 95 ఏండ్ల రామచంద్రారెడ్డి తిరుగులేని ఆధిక్యం కనబరిచారు. భద్రాచలం కాంగ్రెస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సొంత గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నేత మడకం జోగయ్య 84 ఓట్ల తేడాతో గెలిచారు. మంత్రి సీతక్క సొంత జిల్లా ములుగు మేజర్ గ్రామ పంచాయతీ ఏటూరునాగారంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కాకులమర్రి శ్రీలత 3,230 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 60 శాతంకాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల స్వగ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయకేతనం ఎగురవేశారు. జడ్చర్ల, భద్రాచలం, షాద్‌నగర్, మహబూబాబాద్, ఇంకా అనేక నియోజవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమ సొంత గ్రామాల్లో సర్పంచ్‌లను గెలిపించుకోలేకపోయారు.

తొలి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 4,236 గ్రామ పంచాయతీల ఎన్నికలకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో 396 పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. 3,834 గ్రామ పంచాయతీలకు గురువారం ఎన్నికలు నిర్వహించారు. కాంగ్రెస్ ఏకగ్రీవం చేసుకున్న మేజర్ పంచాయతీలను వేలం పాటల ద్వారానే కొనుగోలు చేసినట్టు తెలుస్తున్నది. గులాబీ పార్టీ 1,345 చోట్ల విజయం సాధించినట్టు వార్తలు అందాయి. బీఆర్ఎస్ అభ్యర్థులు కేవలం 10ఓట్ల లోపు తేడాతో 50కి పైగా గ్రామాల్లో ఓటమి చవిచూసినట్టు తెలిసింది. 20 ఓట్ల తేడాతో ఓడిన గ్రామాలు 150కిపైగానే ఉన్నట్టు తెలుస్తున్నది. వచ్చే సాధారణ ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తామని కలలు కంటున్న బీజేపీ కేవలం 186 గ్రామ పంచాయతీలకే పరిమితమైంది. ఏ రాజకీయ పార్టీ మద్దతు లేకుండానే పోటీ చేసిన అభ్యర్థులు 524 పంచాయతీల్లో విజయం సాధించారు.



# ఐటీకి ప్రాధాన్యం



(మొదటి పేజి (తరువాయి)


తెలిపారు. ఏపీని గాడిలో పెట్టేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఇప్పటికీ సీఎం రాత్రి పది వరకు శ్రమిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఐటీకి ఇస్తున్న ప్రాధాన్యతతో ఇతర రాష్ట్రాలు అసూయ చెందుతున్నాయని వ్యాఖ్యలు చేశారు. కంపెనీల యాజమాన్యంతో ఎలాంటి లావాదేవీలు చేయమని.. కేవలం భూమి పూజ అలాగే రిబ్బన్ కటింగ్‌లకు మాత్రమే ప్రాధాన్యత ఉంటుందన్నారు. రాబోతున్న ఐటీ కంపెనీలకు ఉద్యోగులు నిబద్ధతో పని చేయాలని సూచించారు. విశాఖ ప్రజలు రౌడీలను తరిమేశారని.. ఇప్పుడు విశాఖపట్నం ఒక ఎకనామిక్ రీజన్‌గా మారిందన్నారు. 2047 నాటికి ఏపీ బ్జడెట్ 2.4 ట్రిలియన్లకు చేరుతుందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

కాగా.. విశాఖ మధురవాడ ఐటీ హిల్స్‌లో పలు కార్యాలయాలకు మంత్రి భూమి పూజ చేశారు. టెక్ తమ్మిన, నాన్ రెల్ టెక్నాలజీస్, ఏసీఎన్ ఇన్ఫోటెక్ లిమెడెట్‌కు శంకుస్థాపనలు చేశారు. హిల్-4లో సత్వాస్ వాంటేజ్ వైజాగ్ క్యాంపస్, ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్‌లకు మంత్రి లోకేష్ భూమి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# లోకాయుక్త అమలులో విఫలం

**పుణే, డిసెంబర్ 12 :**

మరోమారు నిరాహారదీక్షకు ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నాహజారే సిద్ధమవుతున్నారు. మహారాష్ట్రలోని తన స్వగ్రామమైన రాలేగావ్ సిద్ధిలో జనవరి 30న నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నాహజారే వెల్లడించారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న లోకాయుక్త చట్టాన్ని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయ్యిందని ఆయన ఆరోపించారు. ప్రజా సంక్షేమానికి ఈ చట్టం చాలా కీలకమని.. అయితే పదే పదే హామీలు ఇచ్చినప్పటికీ దానిని విస్మరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా తాను నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు 88 ఏళ్ల హజారే తెలిపారు. ఇప్పుడు తాను చేపట్టే నిరాహార దీక్షయే తన ఆఖరి నిరసన అవుతుందేమోనన్నారు. లోకాయుక్త చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అన్నా హజారే 2022లో తన స్వగ్రామమైన రాలేగావ్ సిద్ధిలో నిరాహార దీక్ష చేశారు. లోకాయుక్తను అమలు చేస్తామని అప్పటి ముఖ్యమంత్రి హామీ ఇవ్వడంతో నిరసనను ఉపసంహరించుకున్నారు. ఆ తర్వాత ఓ కమిటీ చట్టాన్ని రూపొందించింది. ఈ బిల్లును మహారాష్ట్ర శాసనసభలోని ఉభయ సభలు ఆమోదించి, రాష్ట్రపతి ఆమోదం కోసం పంపాయి. అయితే.. ఈ చట్టం ఇంకా క్షేత్రస్థాయిలో అమలు కాలేదని అన్నాహజారే పేర్కొన్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి ఫడణవీస్‌కు తాను ఏడు లేఖలు రాసినప్పటికీ ఆయన నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో తాను నిరసన చేపడుతున్నట్లు తెలిపారు. ఇన్నేళ్లవుతున్నా మహారాష్ట్ర ప్రభుత్వం లోకాయుక్త చట్టాన్ని క్షేత్రస్థాయిలో ఎందుకు అమలు చేయట్లేదో తెలియట్లేదని విమర్శించారు.



# శివరాజ్ పాటిల్ మృతి

(మొదటి పేజి (తరువాయి)

ఎక్స్ వేదికగా ఆయన సంతాపం వ్యక్తం చేశారు. 'శివరాజ్ పాటిల్‌జీ మరణం విచారకరం. ఆయన అనుభవజ్ఞుడైన నాయకుడు. ప్రజా జీవితంలో సుదీర్ఘకాలం పాటు ఎమ్మెల్యే, ఎంపీ, కేంద్ర మంత్రితో సహా అనేక హోదాల్లో సేవలందించారు. సమాజ సంక్షేమానికి ఆయన ఎక్కువ ప్రాధాన్యమిచ్చేవారు. కొన్ని నెలల క్రితమే ఆయన నా నివాసానికి వచ్చారు. ఇంతలోనే ఇలా జరగడం విచారకరం. ఓం శాంతి' అని మోదీ రాసుకొచ్చారు. ఇక, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ కూడా శివరాజ్ పాటిల్ మరణానికి సంతాపం తెలిపారు. ప్రజా జీవితంలో సుదీర్ఘకాలం పాటు ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా, మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా, లోక్‌సభకు కూడా సేవలందించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శివరాజ్‌పాటిల్ మృతికి సంతాపం వ్యక్తం చేశారు. పాటిల్‌తో సన్నిహిత సంబంధం ఉందని, ఎన్నో మధురమైన జ్ఞాపకాలు ఉన్నాయని ఖర్గే ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. గొప్ప గౌరవప్రదమైన రాజనీతిజ్ఞుడైన పాటిల్.. కీలకమైన రాజ్యాంగ పార్లమెంటరీ బాధ్యతలను నిర్వర్తించారు. భారతదేశ ప్రజాస్వామ్య సంస్థలకు గణనీయంగా తోడ్పడ్డారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి, ఆయన సమగ్రత, ప్రజాసేవ పట్ల నిబద్ధతను ఆరాధించిన వారందరికీ తీరని లోటు. కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ పాటిల్ మృతికి సంతాపం తెలిపారు. పాటిల్ మరణం చాలా హృదయ విదారకమైనది. పార్టీకి పూడ్చలేని నష్టం. ప్రజాసేవ పట్ల ఆయన అంకితభావం, దేశానికి ఆయన చేసిన కృషి ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయి అని రాహుల్ పేర్కొన్నారు.

# విందు రాజకీయాలు

(మొదటి పేజి (తరువాయి)

ఎమ్మెల్యే ఫిరోజ్ ఆతిథ్యం ఇచ్చారు. ఇవన్నీ సాధారణ కార్యక్రమాలేనని నేతలు చెబుతున్నారు. ఎమ్మెల్యే ఇంట్లో జరిగిన విందులో పాల్గొన్నాం. అందులో ప్రత్యేకత ఏమీ లేదు. అదొక స్నేహపూర్వక సమావేశం'అని డీకే అన్నారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై కొన్ని రోజులుగా ఊహాగానాలు వినిపిస్తోన్న తరుణంలో ఈ బల ప్రదర్శనలు జరుగుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# నువ్వు చచ్చిపో సెలవిస్తారు

(మొదటి పేజి (తరువాయి)

అతని కుటుంబ సభ్యులు తెలిపారు. 'నీకు చదువు ఎందుకు? నువ్వు చనిపోతే కాలేజీకి ఒక రోజు సెలవు వస్తుంది' అంటూ ఓ అధ్యాపకురాలు తోటి విద్యార్థుల ముందు అమానుషంగా మాట్లాడినట్లు సమాచారం. ఈ అవమానాలు, మానసిక ఒత్తిడి తట్టుకోలేక జస్విన్ సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్యయత్నం చేసుకున్నాడు.తల్లిదండ్రుల ఆవేదనజస్విన్ తల్లి రాధ కన్నీటి పర్యంతమై మాట్లాడుతూ.. 'నా కొడుకు పట్ల కాలేజీ లెక్చరర్లు దారుణంగా మాట్లాడారు. సరైన సమాచారం ఇవ్వకుండా యాజమాన్యం నిర్లక్ష్యం చేసింది' అని ఆరోపించారు. తన కుమారుడి పరిస్థితికి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనపై ఎన్‌ఆర్‌ఐ కళాశాల యాజమాన్యం తల్లిదండ్రులకు సరైన సమాచారం ఇవ్వలేదని ఆరోపణలు ఉన్నాయి. విద్యార్థి ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్నప్పటికీ, కాలేజీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని కుటుంబ సభ్యులు, సంఘాలు మండిపడుతున్నాయి. వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం, దళిత సంఘాలు ఎన్ఆర్ కళాశాల ముందు బైటాయించి నిరసనలు చేపట్టాయి. విద్యార్థులపై వేదింపులు ఆపాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# హక్కులను కాపాడండి

(మొదటి పేజి (తరువాయి)

తమ ఫోటోలను, వీడియోలను ఆర్టిఫిషియల్ ఇంటెలి జెన్స్ సాయంతో మార్ఫింగ్ చేసి దుర్వినియోగం చేస్తున్న సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై చర్యలు తీసుకోవాలని ఆయన కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.అయితే పవన్ పిటిషన్‌ని శుక్రవారం విచారించిన ఢిల్లీ హైకోర్టు ఈ విషయంలో కీలక ఆదేశాలు జారీ చేసింది. పవన్ కళ్యాణ్ ఫోటోలు, వీడియోలు దుర్వినియోగం అవుతున్న లింకులను 48 గంటల్లోగా తమకు అందించాలని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను ఆదేశించింది. అంతేకాకుండా, ఆ లింకులపై వారం రోజుల్లోగా తగిన చర్యలు తీసుకోవాలని న్యాయస్థానం స్పష్టం చేసింది.పవన్ కళ్యాణ్ ఇమేజ్‌ను వీడియోలను ఉపయోగించి ద్వారా సృష్టించిన తప్పుడు కంటెంట్‌ను తొలగించాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను న్యాయస్థానం డిసెంబర్ 22కు వాయిదా వేసింది. కాగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాన్ ను వ్యక్తి గతం గా టార్గెట్ చేస్తూ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున పోస్టులు ప్రత్యక్షమవుతున్నాయి. రాజకీయంగా, వ్యక్తిగతంగా ఆయన్ను దెబ్బతీసేందుకు కొందరు సోషల్ మీడియాను ఆయుధంగా చేసుకుంటు న్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.దీనిని సీరియస్ గా తీసుకున్న పవన్ కళ్యాణ్.. దిల్లీ హైకోర్టును ఆశ్రయించడం తో ఇప్పుడు కోర్టు ఈ మేరకు ఆదేశాలు ఇచ్చింది. కొద్ది రోజుల క్రితం చిరంజీవి, నాగార్జున, తారక్ సహా పలువురు ప్రముఖులు ఇదే తరహాలో కోర్టును ఆశ్రయించారు. తమ పేరు, ఫొటోలు, వాయిస్ ను దుర్వినియోగం చేస్తున్నారని కోర్టుకు ఫిర్యాదు చేసారు. దీంతో, ఇప్పుడు పవన్ పిటిషన్ విషయంలోనూ న్యాయస్థానం తగిన చర్యలకు ఆదేశించింది.

# భూకంపాలపై చర్యలకు ఆదేశించండి

**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 12 :**



ప్రజల్ని చంద్రుడి పైకి తరలించాలా? మరెక్కడికైనా పంపాలా? అంటూ సుప్రీంకోర్టు శుక్రవారం పిటిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. భారతదేశ జనాభాలో 75 శాతం మంది భూకంపాల జోన్‌లోనే ఉన్నారని, భూకంపాల వల్ల కలిగే నష్టాన్ని తగ్గించడానికి అధికారులు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేస్తూ అత్యున్నత న్యాయస్థానం, ఈ వ్యాఖ్యలు చేసింది.

ఈ కేసును జస్టిన్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ముందు వినిపించేందుకు పిటిషన్ స్వయంగా హాజరయ్యారు. గతంలో ఢిల్లీ మాత్రమే అధిక భూకంప జోన్ భాగంలో ఉండేదని, కానీ ఇటీవల భారత్ జనాభాలో 75 శాతం మంది ఈ జోన్ లో ఉన్నారని తెలిపారు. దీనికి ప్రతిగా..అయితే మనం అందర్ని చంద్రుడిపైకి లేదా మరెక్కడికైనా తరలించాలా అంటూ ధర్మాసనం ప్రశ్నించింది. ఇటీవల జపాన్ లో పెద్ద భూకంపం వచ్చిందని పిటిషనర్ చెప్పారు. మనం ముందుగా ఈ దేశంలోకి అగ్నిపర్వతాలు తీసుకురావాలి, అప్పుడు మనం భారత్‌ను జపాన్‌తో పోల్చవచ్చు అని ధర్మాసనం పేర్కొంది.

భూకంపం సంభవించినప్పుడు నష్టాన్ని తగ్గించడానికి అధికారులు ఏర్పాట్లు చేయాలని పిటిషనర్ కోరాడు. దీనికి ప్రతిగా అది ప్రభుత్వం చూసుకోవాల్సిన విషయమని, ఈ కోర్టు దీనిని చేయలేదని, పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు ధర్మాసనం చెప్పింది.

# విద్యార్థినులకు మనోధైర్యం ముఖ్యం

**మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ..**

**తాడిపత్రి, డిసెంబర్ 12:**

విద్యార్థినులకు మనోధైర్యం ముఖ్యమని శుక్రవారం తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. అనంతపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో చికిత్స పొందుతున్న ముచుకోట గ్రామానికి చెందిన నలుగురు నర్సింగ్ విద్యార్థినులను తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి పరామర్శించి వారి సమస్యను అడిగి తెలుసుకన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని హాస్టల్ సిబ్బందికి తెలిపారు. విద్యార్థినులతో మాట్లాడుతూ మీకు అండగా ఉంటానని , మీకు ఏదైనా సమస్య వస్తే తనకు లేదా తన కార్యాలయానికి తెలియచేయాలని తెలిపారు. విద్యార్థినులకు మనోధైర్యాన్ని కల్పించి ఆర్థిక సహాయాన్ని అందచేశారు.



హాస్టల్ సిబ్బందితో మాట్లాడుతున్న మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి

ఇటీవల అనంతపురం పట్టణంలోని కె.ఎస్.ఆర్ నర్సింగ్ కాలేజ్ నందు నర్సింగ్ విద్యను అభ్యసిస్తూ, ఎస్సీ నెంబర్ వన్ హాస్టల్ నందు ఉంటున్న ముచ్చుకోట గ్రామానికి చెందిన నలుగురు విద్యార్థినులు హాస్టల్ వార్డెన్ తిట్టిందని మనస్థాపంచెంది, సూపర్ వాస్మోయిల్ తాగడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వీరిని హాస్టల్ సిబ్బంది ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందజేస్తున్న విషయం విదితమే.



విద్యార్థినులను పరామర్శిస్తున్న మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి

# గుత్తి తాలూకా యూనిట్ ఎన్జీవో అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం

**గుత్తి, డిసెంబర్ 12:**

గుత్తి తాలూకా యూనిట్ ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గుత్తిలో శుక్రవారం ఏపీ ఎన్జీవో హోంలో ఎన్నికలు నిర్వహించారు. అసోసియేషన్ ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన నోటిఫికేషన్ జారీ అనంతరం గుత్తి తాలూకా ఎపి ఎన్జీఓ భవన్‌లో నామినేషన్లు స్వీకరించారు. నామినేషన్లు పరిశీలించిన అనంతరం, ప్రతి పదవికి ఒక్కో నామినేషన్ మాత్రమే రావడంతో ఎన్నికలు ఏకగ్రీవంగా ముగిసినట్లు ఎలక్షన్ ఆఫీసర్ ప్రకటించారు. ప్రెసిడెంట్‌గా కే. శ్రీనివాసులు , సెక్రటరీగా సి.సతీష్ కుమార్, కోశాధికారిగా టి సురేంద్ర , అసోసియేట్ ప్రెసిడెంట్‌గా కే.కిషోర్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ -1గా డి.అరుణ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ -2గా ఎస్ రామకృష్ణ , వైస్ ప్రెసిడెంట్- 3గా వి. రాఘవేంద్ర, జాయింట్ సెక్రెటరీ-1గా టి. గంగాధర, జాయింట్ సెక్రెటరీ- 2గా ఎన్.సీనప్ప, జాయింట్ సెక్రెటరీ-3గా డి .మంజునాథ యాదవ్ , జాయింట్ సెక్రెటరీగా బి సువర్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు..ఎన్నికైన కొత్త కార్యవర్గ సభ్యులను అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మాధవ , జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు బి.చంద్రశేఖర రెడ్డి , డి.చంద్రమోహన్ , జిల్లా ఉపాధ్యక్షులు ఏ.రవికుమార్ , అభినందించారు.



గుత్తి తాలూకా ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు



నూతనంగా ఎన్నికైన మహిళ విభాగం కార్యవర్గ సభ్యులు

# ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీ

**వ్యవసాయ శాఖ అధికారులు..**

**యాడికి, డిసెంబర్ 12 :**

యాడికి మండలంలోని ఎరువుల దుకాణాలలో శుక్రవారం వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు. రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ , జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు తనిఖీలు చపట్టారు.ఈ తనిఖీలు అనంతపురం ఏ డి ఏ జీఎం అల్తాఫ్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో జరిగినది. యాడికి లోని శ్రీ వెంకట్ ఫర్టిలైజర్స్ , సుఫలా ఫర్టిలైజర్స్, రాయల చెరువులోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ , న్యూ లక్ష్మీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ దుకాణాలలో తనిఖీలు చేపట్టడం జరిగినది. తనిఖీల్లో భాగంగా శ్రీ వెంకట్ ఫర్టిలైజర్ దుకాణంలో ఓ ఫారం లో అనుమతి అయిపోయినా కూడా అమ్మకాలు మరియు నిల్వలు ఉండడం గుర్తించి అలాగే రైతులకు ఇచ్చే బిల్లులలో ఎటువంటి వివరాలు రాయకుండా ఇవ్వడం గమనించి ఫ్యాక్ట్ కంపెనీకి చెందిన 38 టన్నుల ఎరువులు వాటి విలువ రూ.7,44,405 సీజ్ చేసి కోర్టుకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.





ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు అల్తాఫ్ అలీ ఖాన్. మహబూబ్ బాషా

# విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యం

**పామిడిలో విస్తృత తనిఖీలు .. రాష్ట్ర ఆహార కమీషన్ సభ్యురాలు గంజిమాల దేవి ..**

**పామిడి, డిసెంబర్ 12:**

విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యం అని ప్రభుత్వ కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నతంగా ఎదగాలని రాష్ట్ర ఆహార కమీషన్ సభ్యురాలు గంజిమాల దేవి విద్యార్థులకు పిలుపునిచ్చారు. పట్టణంలో విస్తృతంగా పర్యటించిన రాష్ట్ర ఆహార కమీషన్ సభ్యురాలు గంజిమాల దేవి ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ చౌకదాన్యపు డిపోల్లో తనిఖీలు చేపట్టారు. ఆదర్శ పాఠశాల, నాగిరెడ్డి, ఎస్సీ కాలనీల్లోని ప్రాథమిక పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులు ఎంతమంది.. వారందరకీ నాణ్యమైన, బలవర్థకమైన, పౌష్టికాహారాన్ని అందిస్తున్నారా, మెనూను పాటిస్తున్నారా అంటూ ఆరా తీసిన రాష్ట్ర ఆహార కమీషన్ సభ్యురాలు గంజిమాల దేవి రిజిష్టర్లను పరిశీలించారు. నాగిరెడ్డి కాలనీలోని ప్రాథమిక పాఠశాల వంటగది అధ్వాన్నంగా ఉందని గదికి సున్నం వేసుకుని వెలుతురు కోసం లైట్ వేసుకోవాలంటూ ఇక్కడ సౌకర్యాలు సక్రమంగా లేవని పాఠశాల హెచ్ఎం ఏమి చేస్తున్నారని ప్రశ్నిస్తూ వెంటనే హెచ్ఎంకు షోకాజ్ నోటీసును జారీ చేయాలని ఎంఈఓను ఆదేశించారు. అంతకుముందు మెయిన్ బజారులో ప్రభుత్వ చౌకదాన్యపు డిపోను పరిశీలించిన రాష్ట్ర ఆహార కమీషన్ సభ్యురాలు గంజిమాల దేవి నిత్యవసర సరుకులను సక్రమంగా పంపిణీ చేస్తున్నారా.. తూకాల్లో వ్యత్యాసాలు ఏవైనా ఉన్నాయా.. అని డీలర్ నారాయణమూర్తిని అడిగి తెలుసుకున్నారు. నిరుపేదలను ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వాలు ప్రభుత్వ చౌకదాన్యపు డిపోల ద్వార నిత్యవసర సరుకులను అందిస్తోందని డీలర్లు లక్ష్యానికి అనుగుణంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పాటుపడుతున్న ప్రభుత్వం వాటి ద్వార విద్యార్థినీ విద్యార్థుల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల్లో బలవర్థకమైన పౌష్టికాహారాన్ని అందించటంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తే చర్యలు తప్పవని గంజిమాల దేవి హెచ్చరించారు. ఈకార్యక్రమంలో డిఎఫ్ ఓ వెంకటేశ్వర్లు, తూనికలు కొలతలు శాఖ ఇన్స్పెక్టర్ శంకర్, తహశీల్దార్ షర్మిల, ఎంఈఓ జయానాయక్ తదితరులు పాల్గొన్నారు.



సరుకులను సక్రమంగా పంపిణీ చేయాలంటూ డీలరుకు సూచిస్తున్న దృశ్యం




వంటగదిని పరిశీలిస్తున్న రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు గంజిమాల దేవి

# మిడ్ పెన్నారు డ్యామ్‌కు సామగ్రి అందజేత

**ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ..**

**తాడిపత్రి, డిసెంబర్ 12:**

మిడ్ పెన్నారు డ్యామ్ అధికారులకు రోప్, సామాగ్రిని శుక్రవారం తాడిపత్రి శాసనసభ్యులు జేసీ అష్మిత్ రెడ్డి అందజేశారు. గత మూడు రోజుల నుండి మిడ్ పెన్నారు డ్యామ్ వద్ద నార్త్ కెనాల్ గేట్ పనిచేయక పోవడం వలన నీటి ప్రవాహన్ని పెంచడానికి అధికారులు పరిశీలించగా ఆ గేట్ కి సంబంధించిన రోప్ తెగి పోయిందని గమనించారు. ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని రోప్, సంబంధిత సామగ్రిని హైదరాబాద్ నుంచి ప్రత్యేక వాహనంలో మిడ్ పెన్నార్ డ్యాం వద్దకు చేర్చారు. నీటిలో సుమారు 90 అడుగుల లోతులో పనిచేయడానికి కర్ణాటక లోని తుంగభద్ర డ్యామ్ నుంచి ప్రత్యేక డైవర్, నిపుణుల బృందాన్ని పిలిపించి మరమ్మత్తులను త్వరితగతిన పూర్తి చేయించారు. ఈసందర్భంగా యాడికి, పెద్ద వడుగూరు మండలాల రైతులు హర్షం వ్యక్తం చేశారు.



ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి తెప్పించిన రోప్



సామగ్రి అందజేసిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

# శ్రీ అయ్యప్పస్వామి గుడిలో తులాభారం

**కనేకల్లు, డిసెంబర్ 12:**

కనేకల్లు శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో భక్తులు సర్వశెట్టి అరుణమ్మ రమేష్ దంపతుల కుమారుడు సాయి చరణ్ మొక్కుబడి మేరకు శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో తులాభారం చేయించి మొక్కుబడి తీర్చుకున్నారు. గత సంవత్సరం సర్వశెట్టి సాయి చరణ్ తమ పనులు కావాలని మురుక్కుకోవడంతో అయ్యప్ప స్వామి కరుణించి మంచి చేశాడని అందుకుగాను మ్రొక్కు తీర్చుకున్నట్లు తెలిపారు. తన కుమారుడను త్రాసులో కూర్చోబెట్టి తన కుమారుడు ఎంత బరువు ఉన్నాడో అంత తోక బెల్లం మరియు బియ్యం బ్యాళ్లు తులాభారం చేసి దేవాలయానికి అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గురు స్వాములు తిమ్మప్ప చిక్కన్న నాగప్ప ప్రకాష్ పూజారి వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసంక్షేమాన్ని గాలికొదిలిన ఎన్డీఏ ప్రభుత్వం

**కోటి సంతకాల ప్రతులతో భారీ ర్యాలీ .. వైసీపీ నేతలు నైరుతిరెడ్డి, చెన్నకేశవరెడ్డి..**

**పామిడి డిసెంబర్ 12:**

ఎన్నికల సమయంలో అనేక హామీలను గుప్పించి అధికారాన్ని చేపట్టిన ఎన్డీఏ ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని గాలికొదిలిందని వైసీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతీరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి ధ్వజమెత్తారు. రాష్ట్రం మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణను నిరశిస్తూ చేపట్టిన కోటి సంతకాల ప్రతులను జిల్లా నాయకత్వానికి అందజేయటంలో భాగంగా వైసీపీ శ్రేణులు ఆపార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతీరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి ఆద్వర్యంలో శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలతో నివాళులు అర్పించి భారీ ర్యాలీతో అనంతపురంకు తరలివెళ్ళారు. ఎన్డీఏ పాలనలో ఆర్భాటమే తప్ప అభివృద్ది శూన్యంగా మారిందని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో రూ.వేల కోట్ల వ్యయంతో మెడికల్ కళాశాలల నిర్మాణాలకు ప్రారంభించిన ఘనత జగన్మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. ఎన్డీఏ కూటమి అధికారాన్ని చేపట్టాక ప్రజాస్వామ్య వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ దోచుకోవటం దాచుకోవటం అన్న సిద్దాంతంతో వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఎన్డీఏ పాలకులు మెడికల్ కళాశాలలను ప్రయివేటీకరించి రూ.కోట్లను దండుకోవాలని చూస్తున్నారని వీరి ఆగడాలను అడ్డుకునేందుకు వైసీపీ అధినేత జగన్మోహనరెడ్డి నేతృత్వంతో కోటి సంతకాల సేకరణ చేపట్టామన్నారు. ప్రజలంతా జగన్మోహనరెడ్డి వెంటనే ఉన్నారని రాబోయేది వైసీపీ ప్రభుత్వమే అని జోశ్యం చెప్పారు. ఈకార్యక్రమంలో పట్టణ కన్వీనర్ నాగూర్ ఈశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షులు సల్లావుద్దీన్ తుల్లబాయ్, రూరల్ ఉపాధ్యక్షులు నీలూరు హరినాథ్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మునగల రంగనాయకులు, నాయకులు మీసాల రామచంద్ర, కొండాపురం భాస్కర్ రెడ్డి, ఖాసీం, శివ రాథోడ్, గౌస్, పర్యాద్ ఖాన్, రజాక్, బాబా, సుధాకర్, బాలకృష్ణ, నాగేష్ యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, నారాయణస్వామి, నరసింహ, నక్కా ఓబులేసు, వినోద్, రమణ, సుంకన్న, అన్వర్ రాజు, కొత్తపల్లి సూర్యనారాయణరెడ్డి, రామ్మోహన్ రెడ్డి, మహేష్ రెడ్డి, ఆదిశేషారెడ్డి, సుధాకర్ రెడ్డి, నీలూరు రమణారెడ్డి, అనిల్ రెడ్డి, ధనుంజయరెడ్డి, గజరాంపల్లి దేవేంద్ర, తిప్పారెడ్డి, వెంకటగుప్తా, షాషావలి, శ్రీనివాసులు, రాజు, శివయ్య, కొట్టాల ఉమేష్ ఆది, హరికృష్ణ, సందీప్, రమేష్, నాగేష్, రామిరెడ్డి, కుళ్ళాయప్ప, జమ్మన్న, సూరి, నరసింహులు, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.



రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైసీపీ నేతలు నైరుతిరెడ్డి, పెమ్మక చెన్నకేశవరెడ్డి




ర్యాలీలో పాల్గొన్న వైసీపీ నేతలు నైరుతీరెడ్డి, పెమ్మక చెన్నకేశవరెడ్డి,నాయకులు



కోటి సంతకాల ప్రతులను అనంతపురం తరలిస్తున్న వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు

# కోటి సంతకాల ప్రతులు అనంతపురానికి తరలింపు

**వైసీపీ నాయకులు. .**

**గుత్తి, డిసెంబర్ 12:**

గుంతకల్లు నియోజకవర్గం వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో వైఎస్ఆర్సిపి నాయకులు చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి సంబంధించిన ప్రతులను శుక్రవారం పార్టీ గుంతకల్లు నియోజకవర్గం నాయకులు అనంతపురం తరలించారు. వైఎస్ఆర్సిపి అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి ఆధ్వర్యంలో గుత్తి మండల వైఎస్ఆర్సిపి నాయకులు హుస్సేన్ పీరా గోవర్ధన్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ బిందె వరలక్ష్మి మాజీ ఎంపీపీ కోన మురళీధర్ రెడ్డి మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు కాజా మైనుద్దీన్ పట్టణ కమిటీ అధ్యక్షులు కప్పలబండ మధుసూదన్ రెడ్డి సి.వి రంగారెడ్డి నాయకులు నజీర్ యువ నాయకులు మహమ్మద్ షఫీ కౌన్సిలర్లు వరదరాజులు పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఆసుపత్రిలో బేబీ కిట్లు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

# ప్రభుత్వ ఆసుపత్రిలో బేబీ కిట్ల పంపిణీ

**గుత్తి, డిసెంబర్ 12:**

పట్టణంలోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో శుక్రవారం గర్భిణీలు, బాలింతలకు బేబీ కిట్లను పట్టణానికి చెందిన టిడిపి నాయకులు అందజేశారు. తెలుగుదేశం పార్టీ గుత్తి మండలం ఇంచార్జ్ గుమ్మలూరు ఈశ్వర్ పుట్టినరోజు సందర్భంగా ఒక రోజు ముందుగానే ప్రభుత్వ హాస్పిటల్‌లో ఈశ్వర్ ఇచ్చిన కానుకలను హాస్పిటల్ లోని బాలింతలు, గర్భవతులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా లాయర్ సోము , పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి బత్తల మారుతి ప్రసాద్ తెలుగుదేశం పార్టీ నాయకులు కోనంకి కృష్ణ సునీత కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు తాడిపత్రిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**విద్యుత్ ఏడి ప్రభాకర్ రావు ..**

**తాడిపత్రి, డిసెంబర్ 12:**

విద్యుత్ ఉపకేంద్రం నందు మరమ్మతుల కారణంగా ఈనెల 13న విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఏడి ప్రభాకర్ రావు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈనెల 13న రెండవ శనివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు. తాడిపత్రి పట్టణం, తాడిపత్రి పరిసర గ్రామాలకు విద్యుత్ సరఫరాను నిలుపవేయబడుతుందని తెలిపారు. కావున వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ అధికారి కోరారు.



అగాపే ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

# అగాపే ఆశ్రమంలో అన్నదానం

**యాడికి, డిసెంబర్ 12 :**

యాడికి మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు రాఘవేంద్ర కాలనీలో ఉన్న ఆగాపే ఆశ్రమంలో శుక్రవారం చింతకుంట జాకబ్, సరోజమ్మ దంపతుల జ్ఞాపకార్థం ఆశ్రమంలో అన్నదానం ఏర్పాటు చేశారు. చింతకుంట సరోజమ్మ వర్ధంతి సందర్భంగా వారి కొడుకులు ప్రభుదాస్, దేవదాస్, ఇమ్మానుయేల్, కూతుర్లు సుభాషిని ,వసుంధర మరియు కోడలు ,అల్లుళ్ళు, మనవళ్ళు, మనవరాళ్ళు వీరి కుటుంబం అంతా వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థ నిమిత్తమై అగాపే ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించాలని ఆశ కలిగి వృద్ధులకు, నిరాశ్రయులకు అన్నదానం చేశారు. వారి కుటుంబ ఆదరణ కొరకై ఆశ్రమంలో నివాళులర్పించారు. అన్నదానం చేసినందుకు ఆశ్రమం ఫౌండరు బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

## 14న మెగా ఉచిత కంటి వైద్య శిబిరం

**యాడికి, డిసెంబర్ 12 :**

యాడికి మండల కేంద్రంలోని పాత పోలీస్ స్టేషన్ సమీపంలో అమీనా కంటి ఆసుపత్రిలో ఈనెల 14 ఉదయం 10 నుండి 1 గంట వరకు నంద్యాల శాంతిరాం మెడికల్ కాలేజ్ జనరల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సయ్యద్ వలి తెలిపారు. ఈహెచ్‌సి కార్డు ఉన్న వారికి ప్రత్యేక చికిత్స అందిస్తామన్నారు. కంటి శుక్లాలు. కంటి పొరలు ఉన్న వారిని అదే రోజే నంద్యాలలో ఆపరేషన్ చేయించి తిరిగి యధాసానానికి చేస్తారన్నారు. ఆరోగ్యశ్రీ కార్డ్. ఆధార్ కార్డ్, రెండు జతల దుస్తులు తెచ్చుకోవాలన్నారు.

# ప్రజా సమస్యలు, ప్రజా పాలకులనే లెక్క చేయరా..


మాట్లాడుతున్న టిడిపి నేతలు

## మండలంలో నేడు ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ విస్తృత పర్యటన

**అగళి, డిసెంబర్ 12 :**
ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి మండలంలో శనివారం విస్తృతంగా పర్యటిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలకు హాజరవుతున్నారని జడ్పీటీసీ ఉమేష్, మండల పార్టీ అధ్యక్షులు తిప్పేస్వామి, ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్,సింగల్ విండో అధ్యక్షులు కుమార స్వామి,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కెంచప్పయాదవ్, నియోజకవర్గ కల్చరల్ అధ్యక్షుడు గాయత్రి కాలనీ రాజన్న, సీనియర్ నాయకులు కే ఎన్ రమేష్, శ్రీనివాసాచార్,డాక్టర్ కృష్ణప్ప, వైస్ ఎంపీపీ గాయత్రి హేమంత్ రాజు,రామనపల్లి పంచాయతీ కమిటీ అధ్యక్షుడు శివన్న, నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మల్లేష్, మాజీ సర్పంచ్ నింగన్న, తెలిపారు.మధ్యాహ్నం ఒంటి గంటకు రామనపల్లి నూతన గ్రామ సచివాలయ భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం,రెండు గంటలకు అగళి లో శానిటేషన్ కాంప్లెక్స్ భూమిపూజ, 2:15 కు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాలీ బాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం,2:30 గంటలకు నరసంభూది లో సిమెంట్ రోడ్డు నిర్మాణ ప్రారంభోత్సవం 3 గంటలకు కొమరేపల్లి లో నూతన గ్రామసచివాలయ నిర్మాణ భూమిపూజ కార్యక్రమాలు జరుగుతుందని అన్నారు. మండలంలోని నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

**మారని అధికారుల తీరు..**
**కీలక అధికారులు డుమ్మా ..**
**గైర్హాజరవుతున్న అధికారులపై**
**కలెక్టర్‌కు తీర్మానం..**
**ఎంపీడీవో నరసింహనాయుడు...**
**ఎంపీపీ బగ్గిరి త్రివేణి ..**


సమావేశంలో మాట్లాడుతున్న
మండల పరిషత్ అధ్యక్షురాలు బగ్గిరి త్రివేణి

**బత్తలపల్లి, డిసెంబర్ 12:**
ప్రజా సమస్యల పరిష్కారానికి వేదిక కావాల్సిన మండల సర్వసభ్య సమావేశాలు, అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా కేవలం తమాషాలుగా మిగిలిపోతున్నాయి. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో బాధ్యతగా విధులు నిర్వర్తించాలి అని బత్తలపల్లి మండల పరిషత్తు అధ్యక్షురాలు బగ్గిరి త్రివేణి గట్టిగా చెప్పినా, శుక్రవారం ఎంపీపీ బగ్గిరి త్రివేణి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో క్షేత్రస్థాయి వాస్తవం వేరేలా కనిపించింది.ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశంలో అధికారుల తమ శాఖల ప్రగతిని వివరించి, ప్రజల సమస్యలను ప్రజా ప్రతినిధుల ద్వారా అధికారులు దృష్టికి తీసుకువచ్చి, ప్రజా సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఉన్నప్పటికీ, మండల స్థాయిలో ఆయా శాఖల అధికారులు తమకేమీ పట్టదు అన్నట్టుగా వ్యవహరిస్తూ డుమ్మా కొడుతున్నారు. ప్రజా సమస్యలకు జవాబుదారీగా ఉండాల్సిన తహసిల్దార్, రోడ్లు భవనాల శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, ఉద్యానవన, సెరికల్చర్, ఇరిగేషన్, పోలీస్ వంటి కీలక శాఖల అధికారులు ఏకంగా సమావేశానికి డుమ్మా కొట్టి, స్థానిక ప్రజా ప్రతినిధులను అగౌరపరిచారు. తమను ఎవరు ఏమి చేయలేరని ధీమాతో అధికారులు వ్యవహరిస్తున్నారంటూ ఎంపీపీ బగ్గిరి త్రివేణి ఆవేదన వ్యక్తం చేశారు. గైహాజరపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన చర్యలు లేకపోవడం వల్లనే ఈ నిర్లక్ష్యం పరాకాష్టకు చేరుకుందని సభ్యులు మండిపడ్డారు. మీరే కలెక్టర్‌కు విన్నవించండి అని ఎంపీడీవో నరసింహనాయుడు చేతులు ఎత్తేయడం ఉన్నత అధికారుల పనితీరు ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. సభకు వచ్చిన అధికారులలో వ్యవసాయ అధికారి ఓబి రెడ్డి, వైద్యాధికారి అరుణ్ కుమార్, పశువైద్యశాల అసిస్టెంట్ సురేష్, ఐకెపి సిసి శంకర్, ట్రాన్స్‌కో ఈఈ శివయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జ్యోతి, హౌసింగ్ ఏఈ విశ్వనాథ్, ఎంఈఓ చాముండేశ్వరి, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎర్రమ్మ, దేవమ్మ, సి ఏ సి టి శారద, ఈఆర్డి కిష్టప్ప, ఉపాధి హామీ పథకం ఏపి అశోక్, ఆర్టీసీ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రమణమ్మ, దేవాదాయ శాఖ నాగరత్నములు తమ శాఖల ప్రగతిని అమలు చేస్తున్న పథకాలను సభ ముందించారు. సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు తమ పంచాయతీలో పలు సమస్యలపై అధికారులను నిలదీశారు.ప్రజా ప్రతినిధులు ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చిన పరిష్కారం లభించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజా ప్రతినిధుల మాట చెల్లుబాటు మండల వ్యవస్థలో చెల్లుబాటు కావడం లేదని వాదనకు అధికారులు బలం చేకూరుస్తున్నారని సభ్యులు వాపోయారు. ఇలాగే అధికారులు ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయ లోపం కొనసాగితే, మండలంలో అభివృద్ధి పనులు స్తంభించబోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో సమావేశం తూతూ మంత్రంగా ముగించేశారు. ఈ సమావేశంలో జడ్పిటిసి కోటి సుధా, వైస్ ఎంపీపీ గజ్జల వెంగల్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కోటి నరేష్ కుమార్, మందల మంజుల,తప్పేట ఆంజనేయులు, సుజాత, నాగేంద్ర, సర్పంచులు చల్లా కరుణాకర్ నాయుడు, మాదిరెడ్డి పద్మావతమ్మ, ప్రభాకర్ రెడ్డి, చిన్న ముసలప్ప, శారదమ్మ, బండి సరస్వతి, అక్కిం దామోదర్, ఏఎస్ఓ డాక్టర్ లక్ష్మీనరసింహ శర్మ, గ్రామ సచివాలయ శాఖ అధికారి రామ్మోహన్ నాయుడు వివిధ శాఖల అధికారులు కార్యదర్శులు పాల్గొన్నారు.


విద్యార్థులకు దుస్తులు అందజేస్తున్న విదేశీయులు

## విద్యార్థులకు దుస్తులు అందజేత

**నల్లమాడ, డిసెంబర్ 12:**
మండలంలోని గోపేపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం సత్యసాయి భక్తులు దుస్తులు, విద్యాసామాగ్రిని అందజేశారు. పోలాండ్ దేశానికి చెందిన క్రిస్టోనియా, వారి మిత్రబృందం పాఠశాలకు వచ్చి విద్యార్థులకు దుస్తులు, దుప్పట్లు, పెన్నులు, పలు విద్యా సామాగ్రి తో పాటు స్వీట్లు అందజేశారు. గోపేపల్లి నివాసి అయిన మహిళా కానిస్టేబుల్ నారాయణమ్మ కు విదేశీయులతో పరిచయం ఏర్పడి తమ గ్రామంలో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరడంతో వారు విద్యార్థులకు, గ్రామంలో పలువురికి నిత్యావసరాలు, దుస్తులు దుప్పట్లు పంపిణీ చేసినట్టు ఉపాధ్యాయ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఓబుళపతి, ఉపాధ్యాయ సిబ్బంది ఆనంద్, వెంకట్రామిరెడ్డి, చిట్టిబాబు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


విద్యార్థులు ఉపాధ్యాయ సిబ్బందితో విదేశీ సత్యసాయి భక్తులు


ప్రకాశ్ రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

## డిప్యూటీ ఎంపీడీవో ప్రకాశ్ రెడ్డికి సన్మానం

**గుడిబండ, డిసెంబర్ 12:**
గుడిబండ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించి పదోన్నతిపై బదిలీపై వెళ్లిన డిప్యూటీ ఎంపీడీవో ప్రకాశ్ రెడ్డిని అధికారులు ప్రజాప్రతినిధులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన ఆగళి మండలానికి డిప్యూటీ ఎంపీడీవో గా పదోన్నత పొంది విధులు నిర్వహిస్తున్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించి పలువరు మాట్లాడుతూ మండలంలో గత రెండు సంవత్సరాల నుండి వివిధ పంచాయతీ పరిధిలో కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు మంచి సేవలు అందించారన్నారు. అనంతరం ఆయనకు అధికారులు ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు నాయక్ సర్పంచులు ఎంపీటీసీలు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# శిక్షణకు వెళ్లిన అగళి మండల నేతలు

**అగళి, డిసెంబర్ 12 :**
అగళి మండలంలో నూతనంగా పదవులు పొందిన టిడిపి నాయకులు మండల పార్టీ కన్వీనర్ తిప్పేస్వామి ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్ గురు, శుక్రవారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్టీ సమీక్ష సమావేశం శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టిడిపి కార్యాలయంలో మండల అధ్యక్షులు మండల ప్రధాన కార్యదర్శులతో కాఫీ కబుర్లు కాఫీ కవులు పేరు తో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. టిడిపి శిక్షణ కార్యక్రమాలు ఎలా జరిగాయని వారితో అడిగి తెలుసుకున్నారు. ఎన్టీఆర్ హయాంలో ఎర్రటి ఎండలో చెట్ల కింద శిక్షణ ఇచ్చే వారని గుర్తు చేసుకున్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తమ నాయకత్వ లక్షణాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. పార్టీ కోసం రాబోయే ప్రతి ఎన్నికలలో అభ్యర్థులు విజయం సాధించేలా కృషి చేయాలని అన్నారు. మండల అధ్యక్షుడిగా పదవి బాధ్యతలు ఇచ్చినందుకు డి.తిప్పేస్వామి,మండల ప్రధాన కార్యదర్శిగా పదవి బాధ్యతలు ఇచ్చినందుకు విశ్వనాథ యాదవ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.


ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన మండల అధ్యక్షుడు
డి. తిప్పేస్వామి, ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్


మండలాల నాయకులతో ముఖ్యమంత్రి చంద్రబాబు

## ప్రజల సమస్యలు పరిష్కరించడమే పరిష్కార వేదిక ముఖ్య ఉద్దేశం

ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ..

**రొళ్ల, డిసెంబర్ 12 :**
ప్రజల సమస్యలను పరిష్కరించడమే పరిష్కార వేదిక ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు. మడకశిర పట్టణం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు వివిధ సమస్యల పట్ల వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రభుత్వ ఇల్లు మంజూరు కొరకు, పెన్షన్ల మంజూరు, విద్యుత్తు సమస్య, భూ సమస్యలు, పట్టాదారు పాసుపుస్తకం, వన్ బి, అడంగల్, తాగునీటి సమస్య , విద్యుత్ దీపాలు, డ్రైనేజీ వ్యవస్థ, వంటి వాటిపై అర్జీదారులు అర్జీలను ఇవ్వడం జరిగింది ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి అర్జీదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు.


ప్రజల నుంచి అర్జీలు తీసుకొంటున్న ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు


పార్టీ నాయకులతో కలిసి సమీక్షిస్తున్న
అబ్జర్వర్ రామకృష్ణ

## టిడిపి బలోపేతానికి బూత్‌ల వారీగా సమీక్ష

అబ్జర్వర్ రామకృష్ణ ..

**రొళ్ల, డిసెంబర్ 12 :**
ధర్మవరం నియోజకవర్గంలోని ముదిగుబ్బ మండలం లో ఏపీఇఐసి డైరెక్టర్ రొళ్లకొండ రామకృష్ణ తెలుగుదేశం పార్టీ బలోపేతం బూతుల వారీగా అబ్జర్వర్ రామకృష్ణ అక్కడి నాయకులతో కలిసి చర్చించారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యువనేత నారా లోకేష్ ఆదేశాలు మేరకు ఈ ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ మండలం అబ్సర్వర్ గా ఏపీఇఐసి డైరెక్టర్ రొళ్లకొండ రామకృష్ణ ని నియమించడంతో అయన శుక్రవారం తెలుగుదేశం పార్టీ బలోపేతంపై బూతుల వారీగా పార్టీ బలం బలహీనత గురించి ముఖ్య నాయకులు కార్యకర్తలు తో సమావేశం నిర్వహించి నాయకులు కార్యకర్తలతో చర్చించి నేనొక పోస్టుమాన్ గా వచ్చానని మీరిచ్చిన సలహాలను తీసుకొని అధిష్టానం దృష్టికి తీసుకెళు తానని తెలిపారు.

# శ్రీ అయ్యప్ప స్వామి గ్రామోత్సవం, ప్రత్యేక పూజలు

**అగళి, డిసెంబర్ 12 :**
మండలంలోని ఎం ఎం పాళ్యం గ్రామంలో శ్రీ అయ్యప్ప స్వాములతో శుక్రవారం గ్రామోత్సవం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామికి విశేష అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. పంచ హారతులు, మహా మంగళహారతి భక్తుల స్వహస్తాలచే పుష్పాభిషేకం, మధ్యాహ్నం అన్న ప్రసాదం, రాత్రి పడిపూజ, అల్పాహారం అందించారు. ఉదయం కన్నెస్వాముల పూజ స్వాముల పేట తుళ్ళి నాట్యాలు ప్రదర్శించారు.


పురవీధుల గుండా గ్రామోత్సవం
నిర్వహిస్తున్న అయ్యప్ప స్వాములు


అయ్యప్ప స్వామి విగ్రహాన్ని
ప్రత్యేకంగా అలంకరించిన దృశ్యం

స్వామివారి రథోత్సవం 108 దీపాలతో చిన్నారులతో రథం వెంట శోభాయాత్ర నిర్వహించారు. అయ్యప్ప, మహిషాసుర మర్దని, దుర్గా, శక్తి , భద్రకాళి వేషధారణలో కళాకారులు అలరించారు. ఎంఎం పాల్యం గ్రామ పురవీధుల్లో ఓం స్వామియే శరణమయ్యప్ప, స్వామి దిందకతోంతో, అయ్యప్ప దింధకతోంతో అన్న నినాదాలతో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాల సందర్శన

ఎంఇఓ శ్రీధర్ ..

**రొళ్ల, డిసెంబర్ 12 :**
రొళ్ల మండలంలోని కేజీబీవీ పాఠశాలను మండల విద్యాశాఖధికారి ఎన్ శ్రీధర్ సందర్శించారు.పదవ తరగతి 100 రోజులు యాక్షన్ ప్లాన్, ఇంటర్ విద్యార్థులకు జరుగుతున్నా " విజయపథం " టెస్ట్ ల గ్రేడింగ్ లను, కూరగాయలు స్టాక్ లను తనిఖీ చేశారు. అదేవిధంగా విద్యార్థుల మర్క్స్ పరిశీలించారు. విద్యార్థులు అందరు ప్రశ్నలు చదివి జవాబులు వ్రాయాలి. స్కర్ట్ వారు పంపిన మాదిరి ప్రశ్న పత్రాలు ప్రాక్టీస్ చేయాలని చెప్పారు. విద్యార్థినీలు ఇప్పటి నుండి బాగా చదివితే అందరు మంచి మార్కులుతో పాస్ అవుతారు అని పాఠశాల సిబ్బందికి, విద్యార్థులుకు సూచించారు. 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు గల విద్యార్థినీలకు చదవడం, రాయడం రావాలి, గణితం లో చతుర్విధ ప్రక్రియలు ఖచ్చితంగా నేర్పాలని టీచర్స్ కు సూచించారు.


కూరగాయలను తనిఖీ చేస్తున్న ఎంఇఓ శ్రీధర్
స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న ఎంఇఓ శ్రీధర్

# ఎన్నికలు కాదు, భావితరాల భవిష్యత్తు ముఖ్యం

**ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు..**
**టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల ..**

**రొళ్ల డిసెంబర్ 12 :**
ఎన్నికలు ముఖ్యం కాదని, భావితరాల భవిష్యత్తు ముఖ్యమని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. మడకశిర పట్టణం క్యాంపు కార్యాలయంలో మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న రెసిడెన్షియల్ స్కూళ్ల ప్రిన్సిపాళ్లు, వార్డెన్లు, బిసి వెల్ఫేర్, ఎస్.సి వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ250 మంది విద్యార్థులు ఉంటే స్కూళ్లలో 25 బాత్రూంలు ఉన్న అందులో రెండు బాత్రూములు బాగుంటే ఒకదానికి వాకిలి కూడా లేదు ఇంత అజాగ్రత్తగా పిల్లలను చూసుకుంటున్నారా, నియోజకవర్గంలోని పలు గురుకుల, కస్తూరిబాయ్, హాస్టల్లో పర్యటించి లోపాలను గుర్తించి సూచించిన మీరు మారకుండా వ్యవహరిస్తే విద్యార్థులు ఏ విధంగా నివసిస్తారు, ఏ విధంగా చదువులు నేర్చుకుంటారు మీ పిల్లలతో సమానంగా చూసుకోవాలి కదా మీరు కూడా మహిళలే కదా ఆ మాత్రం బాధ్యతగా వ్యవహరించకపోతే ప్రభుత్వ పాఠశాలలో హాస్టల్లో విద్యార్థులు ఎలా ఉంటారని మండిపడ్డారు.కొంతమంది అజాగ్రత్తగా వ్యవహరించడం వల్ల కుళ్ళిపోయిన కూరగాయలు వంటకు ఉపయోగించడం వల్ల అవి తిన్న పిల్లల ఆరోగ్య పరిస్థితి ఏం కావాలి ఒక్కసారైనా గమనించారని మీ పై అధికారులు వచ్చిన రిపోర్టు రాసిన మాలాంటి వాళ్లు వచ్చిన మీరు మారకపోతే ఏ వ్యవస్థకు మీరు బాధ్యతగా పనిచేస్తారు , విద్యార్థుల తల్లిదండ్రులు మిమ్ములను నమ్మే కథ హాస్టల్లో వదిలి వెళ్లడం జరిగింది, ప్రభుత్వం అన్ని విధాలుగా వసతులు కల్పించిన మీరు విద్యార్థులకు వసతులు సక్రమంగా కల్పించాలన్నారు. విద్యార్థుల పట్ల అజాగ్రత్తగా వివరించకుండా పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు, ఇకపై ఎప్పుడైనా వచ్చి పరిశీలించినప్పుడు ఫిర్యాదులు రాకుండా ఉండే విధంగా చూడాలన్నారు,


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు


సమావేశంలో పాల్గొన్న ప్రిన్సిపాళ్లు, వార్డెన్లు

## నేడు రెండు సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఏఈ పి.నిజాముద్దీన్..

**రొళ్ల, డిసెంబర్ 12 :**
మండలం లోని రొళ్ల 33/11 కేవీ ,బిజీ హళ్లి 33/11కేవీ సబ్ స్టేషన్ పరిధిలోని బిజీ హళ్లి,ఎం. రాయపురం,ఎచ్.టి.హళ్లి రొళ్ల గ్రామాల్లో శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు అత్యవసరం మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయమం ఉంటుందని ఏఈ పి.నిజాముద్దీన్ తెలిపారు.ఈ ప్రాంతాలలోని విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సంస్థతో సహకరించాలని మండల ఏఈ పి.నిజాముద్దీన్ కోరారు.

## పార్టీ బలోపేతానికి కృషి

పుట్టపర్తి రూరల్ అబ్జర్వర్లు ఎన్. దాసారెడ్డి, జీకే ఈరన్న ..

**రొళ్ల, డిసెంబర్ 12 :**
పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని పుట్టపర్తి రూరల్ అబ్జర్వర్లు సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీకే ఈరన్న తెలిపారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పుట్టపర్తి రూరల్ మండలంలో 124వ బూత్ 125వ బూత్ 127వ బూత్ సంబంధించి స్థితిగతులను తెలుసుకొని పార్టీ పునర్నిర్మాణం కోసం నాయకులకు వివరించారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ భరత్, మండల కన్వీనర్ విజయ్ కుమార్ స్థానిక క్లస్టర్ సంబంధించిన బూత్ కమిటీ కన్వీనర్లు నాయకులు పాల్గొన్నారు


సమావేశంలో మాట్లాడుతున్న అబ్జర్వర్ దాసిరెడ్డి, అబ్జర్వర్ జీకే ఈరన్న



జాతీయస్థాయి పోటీలలో ఆడనున్న కేజీబీవీ బాలికలు

# జాతీయస్థాయి పోటీల్లో కేజీబీవీ విద్యార్థినిల ప్రతిభ

**పెద్దకడబూరు, డిసెంబర్ 12 :**
కోసిగిలోని కస్తూరి బా గాంధీ బాలికల విద్యాలయంలో 10వ తరగతి చదువుతున్న పెద్దకడబూరు మండలం మేకడోణ గ్రామానికి చెందిన ఈడిగ నరసప్ప, లక్ష్మీ కూతురు ఈడిగ అమృత పంజాబ్ రాష్ట్రంలో జరిగే ఆట్యా పాట్యా జాతీయస్థాయి పోటీలలో పాల్గొన్నారు. ఈ నెల 12 నుంచి 14 వరకు చండీఘర్ జరుగుతున్న ఆల్ ఇండియా జూనియర్ నేషనల్ చాంపియన్ పోటీలలో ఈడిగ అమృత ఆట్యా పాట్యా పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టు తరుపున ఆడుతున్నారు. ఈడిగ అమృతతోపాటు ఇక్కడే 10వ తరగతి చదువుతున్న ఎం. అమృత కూడా జాతీయస్థాయి పోటీలలో ఆడుతున్నట్లు ప్రిన్సిపాల్ షబానా అజ్మీన్, వ్యాయామ ఉపాధ్యాయురాలు సుమ శుక్రవారం తెలిపారు. మొదటి రోజు జరిగిన పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టు విజయం సాధించినట్లు తెలిపారు. జాతీయస్థాయి పోటీలలో ఆడుతున్న ఈడిగ అమృతను మేకడోణ గ్రామస్తులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



ఛలో విశాఖ గోడపత్రికలు విడుదల చేస్తున్న సీపీఎం నాయకులు

# సీఐటీయూ 18వ మహాసభలు జయప్రదం చేయండి

*గోడపత్రికలు విడుదల..*

**పెద్దకడబూరు, డిసెంబర్ 12 :**
సీఐటీయూ అఖిల భారత 18వ మహాసభలు 2026, జనవరి 4న విశాఖపట్నంలో జరుగుతాయని సీపీఎం మండల కార్యదర్శి తిక్కన్న, సీఐటీయూ మండల కార్యదర్శి ఉప్పర ఈరన్న తెలిపారు. శుక్రవారం పెద్దకడబూరు గ్రామంలోని ఛలో విశాఖ కార్యక్రమం గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 4న జరిగే ఛలో విశాఖను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం నెలకు రూ. 26 వేలు ఇవ్వాలని, స్కీం వర్కర్లను, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, డైలీవేజ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని కోరారు. బిల్డింగ్ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, అసంఘటిత కార్మికులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపు చేయాలన్నారు. విద్య వైద్యం ప్రభుత్వ రంగంలో కొనసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో ప్రభావతి దేవి

# నేడు పెద్దకడబూరు మండల సర్వసభ్య సమావేశం

*ఎంపీడీవో ప్రభావతి దేవి ..*

**పెద్దకడబూరు, డిసెంబర్ 12 :**
పెద్దకడబూరు మండల సర్వసభ్య సమావేశం నేడు అనగా శనివారం ఉదయం 11 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శ్రీవిద్య అధ్యక్షతన జరుగనున్నట్లు ఎంపీడీవో ప్రభావతి దేవి స్పష్టం చేశారు. సర్వసభ్య సమావేశానికి జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు, కో ఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు హాజరు కావాలని కోరారు. అలాగే మండలంలోని ఆయా శాఖల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలతో తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. సర్వసభ్య సమావేశానికి గైర్హాజర్ అయ్యే అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ఎంపీడీవో ప్రభావతి దేవి హెచ్చరించారు.

# సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

**ఉదయగిరి(వింజమూరు), డిసెంబర్ 12:**
వింజమూరు మండల కేంద్రంలోని బొమ్మరాజు చెరువు పలి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్, మండల నాయకులు, గ్రామ నాయకులు,చేతుల మీదగా సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. వరికుంటపాడు మండలంలోనీ పలువురు లబ్ధిదారులకు శాసనసభ్యులు సురేష్, స్థానిక మండల కన్వీనర్ మధుసూదన్ రావు, యువ నాయకులు నవీన్ చౌదరి చేతుల మీద పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిది చెక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

**74 మందికి చెక్కులు అందజేత..
లబ్ధిదారుల ముఖాల్లో వెలుగు..
కూటమి ప్రభుత్వం
మన మంచి ప్రభుత్వమని కితాబు..
శాసనసభ్యులు కాకర్ల సురేష్ ..**

**ఉదయగిరి(వింజమూరు), డిసెంబర్ 12:**
తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మొత్తం 74 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 65 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, లబ్ధిదారులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాల పట్ల మానవతా భావంతో ముందడుగు వేసి కూటమి ప్రభుత్వం ఏర్పడిన





సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్





సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్

నాటి నుంచి ప్రజల వైద్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని,ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎంతోమందికి జీవనాధారం కలిగే విధంగా సహాయం అందిస్తున్నారని తెలిపారు. వైద్య చికిత్స ఖర్చులు భరించలేని స్థితిలో ఉన్న అనేక కుటుంబాలు ఈ సహాయంతో ఆర్థికంగా కోల్పోని మళ్లీ జీవనోపాధి వైపు అడుగులు వేస్తున్నాయని,ఈ మహత్తర సేవా కార్యక్రమం వల్ల వేలాదిమంది నిరుపేద ప్రజలు ఇప్పటివరకు లబ్ధి పొందారని గర్వంగా పేర్కొన్నారు.అలాగే, గత ప్రభుత్వంలో ప్రజలు ఇలాంటి సేవా కార్యక్రమాలను ఎప్పుడూ చూడలేదని, అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం మాత్రం ప్రజల సమస్యలపై స్పందిస్తూ, అవసరమైన చోట వెంటనే ఆర్థిక సహాయం అందించి నిజంగా ప్రజల ప్రభుత్వం అనే పేరుకు తగిన విధంగా పనిచేస్తోందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. లబ్ధిదారులు కూడా ముఖ్యమంత్రి సహాయ నిధి తమ కుటుంబాలకు ఒక పెద్ద ఆదరణగా నిలిచిందని నారా చంద్రబాబు నాయుడు కు కూటమి ప్రభుత్వమునకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి సభ్యులు దామామహేశ్వరరావు, కన్వీనర్ పోలినేని చంద్రబాబు నాయుడు, బిజ్జం కృష్ణారెడ్డి, నర్సారెడ్డి, మాజీ కన్వీనర్ తాతయ్య, హరిబాబు, ఎల్ సి రమణారెడ్డి, మాలకొండ రాయుడు, యువ నాయకులు మారినేని రామకృష్ణ,నవీన్ చౌదరి, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్‌గా మేకపాటి శాంతకుమారి

**టిడిపిలో కష్టపడిన వారికి
సముచిత స్థానం..
అభినందనలు తెలిపిన
ఎమ్మెల్యే కాకర్ల సురేష్..**

**ఉదయగిరి(వింజమూరు), డిసెంబర్ 12:**
మేకపాటి శాంతకుమారిని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ పదవి వరించింది. మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి సతీమణి అయిన ఆమె 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారం కోసం పని చేసినందున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకులు మంత్రి నారా లోకేష్ ఆశీస్సులతో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్‌గా నియమించారు. పార్టీలో పని చేసిన వారికి వాటంతట అవే పదవులు వస్తాయనే దానికి ఈ నియామకం ఒక నిదర్శనం. ఓపిక, సహనం, ఓర్పు తో పార్టీ విధివిధానాలతో పని చేసే వారిని అధిష్టానం గుర్తిస్తుంది. మేకపాటి శాంతకుమారి పదవి రావడం పట్ల ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హర్షం వ్యక్తం చేస్తూ వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.పార్టీలో ఇంకా అనేకమంది కష్టపడిన వారు ఉన్నారని వారికి కూడా త్వరలోనే మంచి గుర్తింపు వచ్చే పదవులు వస్తాయని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.



# టిడిపి కార్యకర్త కుటుంబానికి పరామర్శ

**డీసీసీబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి..**

**బద్వేల్, డిసెంబర్ 12:**
కలసపాడు మండలం సిద్దమూర్తి పల్లె గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త చిట్టి బోయిన రమణయ్య గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిపార్టీ పరంగా అన్ని విధాల అండగా ఉంటామని



చిట్టి బోయిన రమణయ్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు



సిద్దమూర్తి పల్లెలో డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

హామీ ఇచ్చి వారికి ధైర్యం చెప్పారు . మంచూరు సూర్యనారాయణ రెడ్డి వెంట అట్లూరు మండల క్రియాసి నాయకులు ఆరవ శ్రీనివాసులు రెడ్డి, మండల నాయకుడు పోతిరెడ్డి రెడ్డయ్య, బోవిల్ల అబ్బిరెడ్డిగారి నరసింహారెడ్డి ,తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా మహాకాలభైరవాష్టమి వేడుకలు

**ఆలయానికి పోటెత్తిన జనం..
వేలాది మందికి అన్నదానం..
కాలభైరవస్వామి నామస్మరణతో
మార్మోగిన ఆలయం..**

**ధర్మవరం, డిసెంబర్ 12:**
పట్టణంలోని శ్రీస్వయంభు కాలభైరవస్వామి సన్నిధిలో మహాకాలభైరవాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. సాక్షాత్తూ పరమశివుని అంశంగా జన్మించే భైరవునికి ప్రతి ఏటా జన్మాష్టమి వేడుకలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. శుక్రవారం తెల్లవారుజాము నుంచి పూజలు ప్రారంభించారు. అర్చకులు ధనుంజయఆచారి భైరవున్ని విశేషంగా అలంకరించి... పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం ఆలయం ముందు స్వామి వారి అఖండ దివ్య జ్యోతి ప్రవేశాన్ని నిర్వహించారు. అనంతరం మహామంగళహారతి కార్యక్రమం జరిగింది. మధ్యాహ్నం 12గంటల నుంచి వేలాది మందికి అన్నదానం నిర్వహించారు. ధర్మవరంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలిరావడంతో ఆలయ పరిసర ప్రాంతాలు భక్తులతో కిక్కిరిసాయి. సాయంత్రం స్వామి వారిని రుద్రభైరవ అలంకారంలో భైరవ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారు శునక వాహనంపై పిర్రెల ధరించి... ఒకింత భయానిక రూపంలో భక్తులకు దర్శనిమిచ్చారు. ఈ వేడుకలకు ధర్మవరం నుంచి కాకుండా జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.



కాలభైరవ స్వామి అలంకరణ



కాలభైరవుడికి అభిషేకం చేస్తున్న భక్తులు

# అంధుల క్రికెట్ కెప్టెన్ దీపిక కోరిన రోడ్లు మంజూరు

**ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు
మధ్యాహ్నం కోరిన రహదారులకు
సాయంత్రానికల్లా పాలనా అనుమతులు**

**రోళ్ల, డిసెంబర్ 12 :**
ప్రపంచ కప్ గెలిచిన అంధ మహిళల క్రికెట్ జట్టుకు కెప్టెన్ గా వ్యవహరించిన దీపిక తమ గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని కోరగా ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కి తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం మంగళగిరిలో అంధ మహిళల క్రికెట్ జట్టుతో ఉప ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దీపిక తమ ఊరికి రోడ్డు గురించి అడిగారు. ఆమె మధ్యాహ్నం అడిగిన రోడ్డుకి సాయంత్రానికి అనుమతులు వచ్చేలా ఉప ముఖ్యమంత్రి చర్యలు చేపట్టారు. క్రికెట్ జట్టు కెప్టెన్ దీపిక విజ్ఞప్తి మేరకు రోడ్లను మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. అందుకు అనుగుణంగా శ్రీ సత్యసాయి జిల్లా అధికారులు మడకశిర నియోజకవర్గం అమరాపురం మండలంలోని హేమవతి పంచాయతీ పరిధిలో ఉన్న తంబలహెట్టి రోడ్లను పరిశీలించారు. హేమావతి నుంచి తంబలహెట్టి వరకూ రోడ్డు నిర్మాణానికి రూ.3.2 కోట్లు, గున్నేహళ్లి నుంచి తంబలహెట్టీ వరకూ 5 కిమీ రోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్లు అవసరమని అంచనా రూపొందించారు. వీటికి అనుమతులు ఇవ్వాలని శ్రీ పవన్ కళ్యాణ్ ఆదేశించారు. ఈ మేరకు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ పాలనాపరమైన అనుమతులు జారీ చేసినందుకు జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ కి మడకశిర నియోజకవర్గం జనసేన పార్టీ తరపున మడకశిర నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త టి రంగస్వామి. హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



రోడ్డు మంజూరు అనుమతులను జారీ చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

# పాఠశాలను సందర్శించిన ఎంఈఓ శ్రీధర్

**రోళ్ల, డిసెంబర్ 12 :**
మండలంలోని కల్లురొప్పం ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ సందర్శించారు. 75 రోజుల జి ఎఫ్ ఎల్ ఎన్ ప్రణాళికలో భాగంగా జి ఎఫ్ లైన్ బేస్ లైన్ లో విభజించిన స్ట్రీమ్,మౌంటెన్, స్కై, గ్రూపులలో ఉన్న విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు,8 నుండి 24 వరకు జి ఎఫ్ ఎల్ ఎన్ కొనసాగుతుందని, పిల్లల స్థాయిని ఖచ్చితంగా మెరుగు పరచాలని తెలియజేశారు. జి ఎఫ్ ఎల్ ఎన్ కి సంబంధించి మండలం నుండి అకడమిక్ ఫోరం కమిటీ యొక్క సందర్శనలు ఉంటాయని తెలిపారు. ఈ నెలలో అకాడమిక్ ఫోరం కమిటీ సందర్శించే పాఠశాలలు వివరాలు ఇలా ఉన్నాయి. 17 న న జడ్.పి.హెచ్.ఎస్ కాకి, ఎంపీపీ ఎస్ కాకి , 22 న జడ్.పి.హెచ్.ఎస్ రత్నగిరి, ఎంపీపీ ఎస్ రత్నగిరి , 26 న జడ్పిహెచ్ఎస్ హెచ్. టి. హళ్ళి ,ఎంపీపీ ఎస్ హెచ్ .టి. హళ్ళి,29 న జెడ్ పి హెచ్ ఎస్ అలుపనపల్లి ఎంపీపీ ఎస్ అలుపనపల్లి. ఈ పాఠశాలలకు అకాడమిక్ ఫోరం కమిటీ సందర్శిస్తారన్నారు. ఆదేవిధంగా మండలంలోని అన్ని పాఠశాలలను సందర్శిస్తారని కావున ప్రతి ఒక్క ఉపాధ్యాయులు 75 రోజుల ప్రణాళికను అమలు చేయాలన్నారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మండల అకాడమిక్ ఫోరం కమిటీ పై తెలిపిన తేదీలలో మీ పాఠశాలను సందర్శిస్తారు. విజిటింగ్ అంశాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఉన్నత పాఠశాలల వారు వంద రోజుల ప్రణాళిక, ప్రాథమిక పాఠశాలల వారు 75 రోజుల జి ఎఫ్ ఎల్ ఎన్ ప్రణాళిక నిర్వహణ గురించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తారు. ప్రతిరోజు మధ్యాహ్నం స్కై, మౌంటైన్ , స్ట్రీమ్ స్థాయిలను పరిశీలిస్తారు. ఆ వివరాలు ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఉపాధ్యాయుల వద్ద ఉండాలన్నారు.



పాఠశాలను సందర్శించిన ఎంఈఓ శ్రీధర్

# శ్రీ లక్ష్మీ దేవికి మహిళల హారతి

**అమరాపురం డిసెంబర్ 12:**
మండల పరిధిలో వీరాపురం గ్రామంలో శ్రీ అంజయ్య స్వామి దేవాలయం ప్రక్కన నూతనంగా నిర్మాణం చేపట్టిన శ్రీ లక్ష్మీదేవి విగ్రహ ప్రతిష్టాపన జరిగి 41 రోజులు పూజలు అందుకొని శుక్రవారం వైభవంగా మండల్ పూజకు శ్రీ లక్ష్మీదేవి కి ప్రధానార్చకులు హరీష్ బట్టర్ ఆధ్వర్యంలో కలసస్థాపన, నవగ్రహ శాంతి హోమం,హోమం, వివిధ రకాల పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జోగప్ప స్వామి, సిద్ధార్థ స్వామి శ్రీ లక్ష్మీదేవికి అభిషేకం, కుంకుమార్చన, శ్రీ లక్ష్మీదేవికి పూలతో అలంకరణ చేసి మహా మంగళహారతి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. హోమం కార్యక్రమాల్లో మమత సిద్ధార్థ పూజలు నిర్వహించారు. వీరాపురం గ్రామం,చుట్టుప్రక్కల గ్రామాల నుండి మహిళలు అధిక సంఖ్యలో హారతులతో శ్రీ లక్ష్మీదేవి దేవాలయం చేరుకొని ప్రదక్షణలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు.





రెస్కో చైర్మన్ ప్రతాప్, వైస్ చైర్మన్ విశ్వనాథ్

## విద్యుత్ సరఫరాలో నేడు అంతరాయం

**రామకుప్పం, డిసెంబర్ 12:**
రామకుప్పం, శాంతీపురం మండలాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని రెస్కొ చైర్మన్ వి.జి ప్రతాప్, వైస్ చైర్మన్ విశ్వనాథ్, డివిజనల్ ఇంజనీర్ హిమ్మత్ సాగర్ ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 8:30 నుండి 12:30 వరకు 132/33 కేవి శాంతీపురం లోని సబ్ స్టేషన్ లో విద్యుత్ లైన్లు మరమ్మతు పనులు కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. దీంతో శాంతీపురం, రామకుప్పం,వి.కోట మండలాల్లోని వినియోగదారులు సహకరించిలని విజ్ఞప్తి చేశారు.



బ్యాంకు అధికారులతో మాట్లాడుతున్న మంచూరు

## రైతులకు సకాలంలో రుణాలు ఇవ్వాలి

### డీసీసీబీ చైర్మన్ మంచూరు..

**బద్వేల్, డిసెంబర్ 12:**
పోరుమామిళ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, పోరుమామిళ్ల డీసీసీ బ్యాంక్‌ను డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి సందర్శించారు. అనంతరం బ్యాంకులో రైతులకు ఇస్తున్న సబ్సిడీ రుణాల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతులకు సకాలంలో పంట రుణాలు ఇవ్వాలని బ్యాంకు సిబ్బందిని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కృష్ణారెడ్డి ,బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసి రెడ్డి రవీంద్రారెడ్డి,ఆరవ శ్రీనివాసులు రెడ్డి,నాగేశ్వర్ రెడ్డి ,కల్లూరి జగ్గిరెడ్డి,పోతిరెడ్డి రెడ్డయ్య,అక్కి దాసరి రమణ, బొప్పాపురం రఘునాథ రెడ్డి , కట్టమూరి శిరీష్ కుమార్,బోవిల్ల నరసింహారెడ్డి, మరియు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



సీఎం చంద్రబాబు నాయుడుతో టిడిపి మండల నేతలు

## సీఎం చంద్రబాబును కలిసిన మండల నేతలు

**రామకుప్పం, డిసెంబర్ 12:**
రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని టిడిపి మండల నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం అమరావతిలో మండల అధ్యక్షుడు వెంకటరమణ, కార్యదర్శి కామరాజు నాయక్ రెండు రోజుల శిక్షణా కార్యక్రమం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు కలిసి మండలంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాలను వివరించారు. పార్టీ అభ్యున్నతికి పథకాల అమలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని చైతన్యం తీసుకురావాలని దిశా నిర్దేశం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతిపురం పార్టీ మండల అధ్యక్షుడు నందిగాం ఉదయ్, ప్రధాన కార్యదర్శి మంజునాథ్ గౌడు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

### 30 లక్షల ఆస్తి నష్టం..

**నందలూరు, డిసెంబర్ 12:**
మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు ఎదురుగా ఉన్న వీధిలోని మాజీ ఎంపీటీసీ స్వామి ఎలుమలై ఇల్లు శుక్రవారం తెల్లవారుజామున షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించింది. ఫైర్ అధికారులకు సమాచారం అందించడంతో వారు వెంటనే వచ్చి మంటలను అదుపు చేశారు. ఈ సందర్భంగా బాధితుడు ఏలుమలై మాట్లాడుతూ అకస్మాత్తుగా తెల్లవారుజామున తమ బెడ్ రూమ్ లో మంటలు రావడంతో ముందుగా ఇంటికి సంబంధించిన విద్యుత్ మెయిన్ ఆఫ్ చేసి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందజేశామన్నారు. అప్పటికే గదిలోని పలు విలువైన వస్తువులు, చీరలతో పాటు బీరువాలో ఉంచిన లక్ష రూపాయల నగదు, 10 తులాల బంగారు, ఒకటిన్నర కేజీ వెండి, అగ్నికి ఆహుతి అయ్యాయని అన్నారు. ప్రభుత్వమే తనను ఆదుకోవాలని అన్నారు. ఫైర్ ఎస్సై రాధాకృష్ణ, డి ఓ బి పురుషోత్తం, హెడ్ కానిస్టేబుల్ రవీంద్రబాబు, కే. రాజేశ్వర్ లు మంటలను అదుపులోకి తెచ్చారు.



మంటలకు ఆహుతి అయిన విలువైన వస్తువులు

# యువత మేలుకో, డ్రగ్స్‌కు దూరంగా ఉండండి

### పోలీస్ కళా జాగృతి నాటక ప్రదర్శన.. సిఐ దస్తగిరి..

**ముద్దనూరు, డిసెంబర్ 12:**
ఓ యువత మేలుకో.. డ్రగ్స్‌కు దూరంగా ఉండండి.. ఆరోగ్యాన్ని కాపాడుకోండి అని పోలీస్ కళా జాగృతి నాటక ప్రదర్శనలలో సీఐ దస్తగిరి పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ శ్రీ నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ వారి ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక బాలుర, బాలికల, ఉన్నత పాఠశాలలలో పోలీస్ కళా-జాగృతి బృందం" ఇన్‌చార్జ్ జి.నరసరామ్ టీమ్ చే 'ఓయువతా... మేలుకో" నాటక ప్రదర్శన ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగాసిఐ దస్తగిరి మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా వుంటూ మీతల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను నేరవేర్చాలని హితువు పలికారు. నేటి సమాజంలో యువత "డ్రగ్స్"కు దూరంగా ఉండి భవిష్యత్తును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎస్ఐ



బాలుర, బాలికల, ఉన్నత పాఠశాలలలో అవగాహన కల్పిస్తున్న సిఐ దస్తగిరి



అవగాహన సదస్సులో పాల్గొన్న ఉన్నత పాఠశాల బాలురు, బాలికలు

మైనుద్దీన్ మాట్లాడుతూ మత్తుపదార్థాలు వాడిన, అమ్మిన, ఆశ్రయం కల్పించిన దానికి తగిన శిక్షలు గురించి తెలియజేశారు. మత్తు పదార్థాల ఆచూకీ తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972కి కాల్ చేసి తెలియజేయాలన్నారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మత్తుపదార్థాల వాడకంవల్ల ప్రజలకు వచ్చే ఆరోగ్య సమస్యలు, సమాజంలోని రుగ్మతలు వాటివలన కలిగే అనర్థాల గురించి వివరించారు. అలాగే నార్కోటిక్స్ ఏఎస్ఐ మల్లయ్య, ఈగల్ టీం అయూబ్ ఖాన్ మాట్లాడుతూ "యువతా మేలుకో-మత్తు నుండి తేరుకో, డ్రగ్స్ వద్దు- జీవితం ముద్దు, మత్తుపదార్థాలకు దూరంగా ఉందాం- భవిష్యత్తును కాపాడుకుందాం అని నినాదాలు చేయించారు. "పోలీసు కళా-జాగృతి బృందం" ప్రదర్శన విద్యార్థులను విశేషంగా అలరించింది. ఈకార్యక్రమంలో ఎస్బిహెచ్‌సి, బృంద సభ్యులు సుశీల, మేషక్ బాబు, ఉదయ్ కుమార్, శ్రీరామ్ కుమార్, మధుసూదన్, కరుణాకర్, అధ్యాపకులు సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పుట్టినరోజు సందర్భంగా కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో పండ్లు పంపిణీ

### మండల టిడిపి అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి..

**అట్లూరు, డిసెంబర్ 12:**
బద్వేల్ మాజీ శాసనసభ్యులు కొనిరెడ్డి విజయమ్మ జన్మదిన సందర్భంగా మండలంలో నీ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలోఘనంగా జన్మదిన వేడుకలను మండల నాయకులు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పాపదిప్పు మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బోవిల్ల.



పిల్లలకు పండ్లు పంపిణీ చేస్తున్న వైకాపా నేతలు



కేక్ కోస్తున్న వైకాపా నేతలు

అమర్నాథ్ రెడ్డి మాజీ ఎన్జీవో సంఘ అధ్యక్షులు పొన్నవోలు. సాంబశివారెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు కొత్తపు. మునిరెడ్డి, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల చైర్మన్ బైర గాని సుబ్బమ్మ,లు ముఖ్య అతిథులకు హాజరై కేక్ కట్ చేసి విద్యార్థినీ లకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు జయ కృష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బోవిల్ల. విష్ణువర్ధన్ రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు పాలకొండు .రాజగోపాల్ రెడ్డి,బోవిల్ల లక్ష్మీ నర్సారెడ్డి, కాకి రుషి కేశవ, బైర గాని పరమేష్ యాదవ్, తదితర కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేసీ కెనాల్ రైతులు రెండవ కారు వరి పంట సాగు చేయవద్దు

### ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి .. ఎంపీడీవో జె. సుబ్బారెడ్డి..

**దువ్వూరు డిశంబరు 11 :**
కేసీ కెనాల్ రైతులు రెండవ కారు వరి పంట సాగు చేయవద్దని ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, ఎంపీడీవో జె. సుబ్బారెడ్డి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయలో మండల సర్వసభ్య సమావేశం కానాల జయ చంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజల సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించాలన్నారు. కేసీ కెనాల్ సాగునీటిపై అధికారులు స్పష్టమైన ప్రకటన చేయాలని, ఇప్ప టికే రెండో కారు కోసం రైతులు నారుమళ్లు వేసుకుంటున్నారని కేసీ కెనాల్ ఏఈ గురుమోహన్ రెడ్డి కి సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకూ ఆరుతడి పంటలకు మాత్రమే నీరు వస్తుందని దీనిపై రైతులకు తెలియజేసేలా చర్యలు తీసుకుంటామని కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటర్ వైస్ చైర్మన్ గురువిరెడ్డి తెలిపారు.
వ్యవసాయాధికారి అమర్నాథరెడ్డి మాట్లాడుతూ మండలంలో , దువ్వూరు, యర్రబల్లె గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. త్వరలో కొనుగోలు కూడా చేస్తారని ఏవో తెలిపారు.మండలంలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్ని శాఖల వారీగా వివరించారు.
ఈ కార్యక్రమంలో మైదుకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపీ రవీంద్ర, కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ వైస్ చైర్మన్ గురువిరెడ్డి, మండల ప్రాథమిక వ్యవసాయ కోపరేటివ్ చైర్మన్ పోలు రామమోహన్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి జె. సుబ్బారెడ్డి, తహసిల్దార్ యెమిరెడ్డి సంజీవరెడ్డి, మండల ఎంపీడీవో కార్యాలయ పరిపాలనాధికారి గోసుల వీరారెడ్డి, జిఎస్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడీవో వెంకటరమణారెడ్డి,వైద్యాధికారిణి డాక్టర్ హేమలత, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి, కళావతి, ఉపాధిహామీ ఏపీవో లక్ష్మీనారాయణ, వెలుగు సిసి అమర్నాథ్ రెడ్డి, హార్టికల్చర్ అధికారి రామకృష్ణ, ఎంఈఓ కార్యాల సిబ్బంది ఖదీర్, పంచాయతీ కార్యదర్శులు, ఆయా పంచాయతీల ఎంపీటీసీలు, సర్పంచ్లులు, తదితరులు పాల్గొన్నారు.



మండల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కానాల జయచంద్ర రెడ్డి

## వీఆర్ఏలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి

### పేస్కేల్ ఇవ్వాలి.. వీఆర్ఏ జేఏసీ రాష్ట కార్యదర్శి గుర్రాల హరికృష్ణ రాయల్..

**బద్వేల్ , డిసెంబర్ 12:**
రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏ)లను 4 వ తరగతి ఉద్యోగులుగా గుర్తిస్తూ పే స్కేల్ వెంటనే ఇవ్వాలని ఏపీ వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి గుర్రాల హరికృష్ణ రాయల్ డిమాండ్ చేశారు. శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలని సాక్షాత్తు సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ ప్రభుత్వాలు ఖాతరు చేయకపోవడం అన్యాయం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విఆర్ఏ ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 16న మంగళగిరిలోని సి సి ఎల్ ఏ. చీఫ్ కమిషర్ ప్రధాన కార్యాలయం ఎదుట మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. బద్వేలు తహాశీల్దార్ కార్యాలయం ఆవరణంలో వీఆర్ఏ వెల్ఫేర్ సర్వీస్ అసోసియేషన్ మండల అధ్యక్షులు రాగే గురవయ్య అధ్యక్షతన వీఆర్ఏలతో సమావేశం నిర్వహించారు... అనంతరం కరపత్రాలు విడుదల చేశారు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్ఏలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా బ్రిటిష్ కాలం వ్యవస్థనుండి నేటి వరకు కూడా రెవెన్యూ శాఖలో పనిచేస్తున్నారని తెలిపారు. అర్హులైన వీఆర్ఏ లకు వీఆర్ఓ. అటెండర్ వాచ్ మెన్. డ్రైవర్. చైన్ మెన్. ప్రమోషన్ లు ఇవ్వాలని ప్రస్తుతం ఉన్న కోటాను 30% నుండి 70% వరకు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. నామినీలుగా పనిచేస్తున్న వీఆర్ఏలను వెంటనే రెగ్యులర్ చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 8 సంవత్సరాలుగా 8 రూపాయలు కూడా వేతనంలో పెంపుదల లేదని కేవలం 10.500 రూపాయల వేతనంతో కుటుంబ పోషణ ఎలా సాధ్యమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి వీఆర్ఏ 16వ తేదీ మంగళగిరిలోని సీసీఎల్ఏ ఆఫీసు ఎదుట జరిగే మహా ధర్నాకు హాజరు కావాలని పిలుపునిచ్చారు... అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమరో మండల ప్రధాన కార్యదర్శి మేడేపల్లి రాజేష్ కుమార్, బత్తెన వెంకటరమణ. గూడూరు గుర్రప్ప. ఆనంగి వెంకటసుబ్బయ్య. మద్దెల సుబ్బయ్య. తదితరులు, పాల్గొన్నారు,



వినతిపత్రం అందిస్తున్న వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి గుర్రాల హరికృష్ణ రాయల్, నాయకులు



నువ్వుల పంటను పరిశీలిస్తున్న మండల వ్యవసాయ అధికారి కృష్ణారెడ్డి

## నువ్వుల పంటలో సస్య రక్షణకు క్రిమిసంహారక మందులు పిచికారి చేయాలి

### మండల వ్యవసాయ అధికారి కృష్ణారెడ్డి..

**ముద్దనూరు, డిసెంబర్ 12**
నువ్వుల పంట సస్యరక్షణ కోసం క్రిమిసంహారిక మందులు వాడాలని మండల వ్యవసాయ అధికారి వెంకట పేర్కొన్నారు. మండల పరిధిలోని నొస్సంవారిపల్లె గ్రామంలో (సామూహిక ప్రదర్శన క్షేత్రం ప్రకృతి వ్యవసాయం సంబంధిత పథకాలన్నీ జాతీయ మిషన్ వంట నూనెలు పప్పు దినుసుల అభివృద్ధి పథకం ఇలాంటివన్నీ భూసారాన్ని పెంచే వ్యవసాయాన్ని ప్రోత్సహించండి అని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఉన్న, ఈయన క్రిమిసంహారిక మందులు వాడేందుకు రైతులను ఎక్కువగా ప్రోత్సహిస్తున్నాడని విమర్శలు వస్తున్నాయి.



సోమశిల వెనుక జలాలలో చేప పిల్లలను వదులుతున్న అధికారులు

## సోమశిల వెనుక జలాలలో చేప పిల్లలు విడుదల

**నందలూరు డిసెంబర్ 12 :**
మండలంలోని కోనాపురం గ్రామ సమీపంలోని సోమశిల వెనుక జలాల్లో తిరుపతి జిల్లా కళ్యాణి డ్యాం మత్స్య క్షేత్రము నుండి 11.5 లక్షల చేప పిల్లలను శుక్రవారం అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు మత్స్య శాఖ అధికారులు, గ్రామ మత్స్యకారులు వదిలారు. ఈ కార్యక్రమంలోఅన్నమయ్య, చిత్తూరు జిల్లా మత్స్యశాఖ అధికారులు సుస్మిత , రవికుమార్ , తిరుపతి జిల్లా కళ్యాణి డ్యాం మత్స్య అభివృద్ధి అధికారి వెంకట రమణ, పశుసంవర్తక శాఖ అధికారి ఈశ్వర ప్రసాద్, రాజంపేట సహాయ మత్స్య పర్యవేక్షకులు మురళీకృష్ణ, పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య, గ్రామమత్స్యకారులు పాల్గొన్నారు.




మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డికి సన్మానం చేస్తున్న డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, నాయకులు

## మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డికి సన్మానం

### డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి..

**బద్వేల్, డిసెంబర్ 12:**
కాశినాయన మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు బసిరెడ్డి రవీంద్రారెడ్డి బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వారి నివాసానికి వెళ్లి శాలువా ప్రత్యేక ఆకర్షణీయమైన గజమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ని శాలువాతో సన్మానించి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని రైతులకు మెరుగైన సేవలు అందించాలని అలాగే స్థానిక ఎన్నికల్లో నాయకులందరూ కష్టపడి పనిచేసి విజయఢంకా మోగిద్దామన్నారు. సూర్యనారాయణ రెడ్డి వెంట తెలుగుదేశం పార్టీ క్రియాశీలనాయకులు అరవ. శ్రీనివాసులు రెడ్డి, మండల నాయకులు పోతిరెడ్డి రెడ్డయ్య, బోవిల్ల అబ్బిరెడ్డి గారి నరసింహారెడ్డి , కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

## టిడిపిలో చేరిన వైసిపి కార్యకర్తలు

**రామకుప్పం, డిసెంబర్ 12:**
మండలంలోని ముద్దనపల్లి గ్రామంలో వైసీపీ కార్యకర్తలు టిడిపి పార్టీలో చేరారు. గురువారం రాత్రి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు టిడిపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పంచాయతీ కేంద్రంలో నూతనంగా నిర్మించిన మినీ పార్కును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నేతృత్వంలో ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకుని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చొరవ తీసుకున్నారు. ఇల్లు లేని వారికి ఇల్లు నిర్మాణాలు, మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు చిన్న చిన్న పరిశ్రమలతో బ్యాంకు రుణాల మంజూరు. పరిశ్రమలు ఏర్పాటుతో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మి కాంత్, డాక్టర్ వెంకటేష్, కృష్ణా నాయక్, విశ్వనాథ్, నాగభూషణం, రఘు, బాలు,వెంకటాచలం, మురళి, త్యాగరాజ్ పాల్గొన్నారు.




మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాటిల్ నాగిరెడ్డిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి తనయుడు వై ప్రణయ రెడ్డి, మండల నాయకులు

## మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగిరెడ్డికి పరామర్శ

### వైయస్సార్సీపి జోనల్ ఇన్చార్జ్ ప్రణయ్ రెడ్డి...

**బెళుగుప్ప, డిసెంబర్ 12:**
బెళుగుప్ప మండల వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాటిల్ నాగిరెడ్డి ని శుక్రవారం వైయస్సార్సీపి జోనల్ ఇన్చార్జ్, ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి తనయుడు వై ప్రణయ్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల పాటిల్ నాగిరెడ్డి గుండె ఆపరేషన్ చేయించుకున్నారు.విషయం తెలుసుకున్న యువనేత ప్రణయ్ రెడ్డి స్థానిక నాయకులతో కలసి బెళుగుప్పలోని ఆయన నివాసానికి చేరుకొని వారిని వారి కుటుంబ సభ్యులని పరామర్శించారు. ఆపరేషన్ కు సంబంధించిన తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రణయ్ రెడ్డి తో పాటు రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి శ్రీనివాసులు, మండల కన్వీనర్ మచ్చన్న, ఎంపీటీసీ సురేష్, మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి,నాయకులు కరుణాకర్,తిమ్మారెడ్డి, పురుషోత్తం రాజు,పాతన్న, బాబురెడ్డి, పూల ప్రసాద్, సుంకానాయక్,ఎర్రగుడి నరిగన్న,బీసీ ఎర్రి స్వామి, తదితరులు పరామర్శించారు.



వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన వైకాపా జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు చంద్రగిరి గొల్ల రాధ యాదవ్

## జగన్‌ను కలిసిన వైకాపా జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు చంద్రగిరి రాధ యాదవ్

**గుత్తి, డిసెంబర్ 12:**
రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి మహిళా ఉపాధ్యక్షురాలు చంద్రగిరి రాధ యాదవ్ కలిశారు. విజయవాడలోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. తనపై నమ్మకం ఉంచి అనంతపురం జిల్లా మహిళా ఉపాధ్యాయులుగా నియమించినందుకు ఆయనకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి అనంతపురం జిల్లాలో వైఎస్ఆర్సిపి అధికారంలోకి తీసుకురావడానికి పార్టీని మరింత బలోపేతం చేయడానికి భవిష్యత్తులో మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన సూచించడంతోపాటు పార్టీ కొరకు కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తలను గుర్తుంచుకుంటానని ఆయన వివరించినట్లు రాధ యాదవ్ తెలిపారు. అందులో భాగంగానే అనంతపురం జిల్లాలో పార్టీ పరిస్థితిని కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నట్టు ఆమె వివరించారు. భవిష్యత్తులో మరింత బాధ్యతగా పనిచేసే పార్టీని ప్రజలకు తీసుకెళ్లడంతో పాటు వచ్చే 2029 ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి అధికారంలోకి తీసుకురావడానికి సర్వశక్తులు ఉండి పనిచేస్తామని ఆయనకు మాట ఇచ్చినట్లు రాధ యాదవ్ తెలిపారు



గంగమ్మ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న వైఎస్ఆర్సిపి జోనల్ ఇన్చార్జ్, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి తనయుడు వై. ప్రణయ్ రెడ్డి

## గంగమ్మ కుటుంబాన్ని పరామర్శించిన వైయస్సార్సీపి జోనల్ ఇన్చార్జ్ ప్రణయ్ రెడ్డి

**బెళుగుప్ప, డిసెంబర్ 12:**
బెళుగుప్ప మండలం గంగవరం గ్రామ సమీపంలోని వ్యవసాయ తోటలో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మృతి చెందిన గంగమ్మ కుటుంబాన్ని వైయస్సార్సీపి జోనల్ ఇన్చార్జ్, ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి తనయుడు వై. ప్రణయ్ రెడ్డి పరామర్శించారు.యువనేత ప్రణయ్ రెడ్డి స్థానిక నాయకులతో కలసి గంగవరం గ్రామానికి చేరుకుని గంగమ్మ కుటుంబాన్ని పరామర్శించే సంతాపం వ్యక్తం చేశారు. గంగమ్మ కుమారుడు ఎగువపల్లి ఎర్రిస్వామి తో మాట్లాడుతూ ఓదార్పుని ఇచ్చారు. ప్రణయ్ రెడ్డి తో పాటు రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి శ్రీనివాసులు, మండల కన్వీనర్ మచ్చన్న, ఎంపీటీసీలు ప్రసాద్, సురేష్,నాయకులు గంగవరం రామాంజనేయులు, కరుణాకర్,తిమ్మారెడ్డి, పురుషోత్తం రాజు,పాతన్న, బాబురెడ్డి, పూల ప్రసాద్, ఎర్రగుడి నరిగన్న,బీసీ ఎర్రి స్వామి, తదితరులు పరామర్శించారు.

## ఎరువులు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు

### ఏడిఏ నరసింహారెడ్డి ..

**దువ్వూరు, డిసెంబర్ 12 :**
మండలంలోని దువ్వూరు, చింతకుంట , కాన గూడూరు గ్రామాలలో ఎరువుల దుకాణాలను కమలాపురం ఏడిఏ నరసింహారెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన మేరకు ఎరువులను విక్రయించాలని తెలిపారు. ఎరువుల దుకాణదారులు, విత్తనాలను, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు రసాయనిక ఎరువులను, విత్తనాలను విక్రయించాలని, ఎక్కువ ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా స్టాక్ బోర్డు, స్టాక్ రిజిస్టర్లును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



ఎరువుల దుకాణాలను పరిశీలిస్తున్న ఏడీఏ నరసింహారెడ్డి

## మంగళగిరిలో టిడిపి నాయకులకు శిక్షణ కార్యక్రమం

### హాజరైన నియోజకవర్గం మండల అధ్యక్షులు.,

**యాడికి, డిసెంబర్ 12 :**
తాడిపత్రి నియోజకవర్గంలో నూతన పదవులు పొందిన తెలుగుదేశం పార్టీ నాయకులకు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాడికి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దడియాల ఆదినారాయణ , తాడిపత్రి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పరిమి శ్రీ హరి , పెద్దవడుగూరు మండల కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి , పెద్దపప్పూరు మండలం లోకనాథ్ రెడ్డి శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీ అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును యాడికి మండల అధ్యక్షుడు దడియాల ఆదినారాయణ యాదవ్ కలిశారు బాధ్యతలు ఇచ్చినందుకు చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం కృషిచేసి రాబోయే ఎన్నికల్లో విజయం సాధించాలని అన్నారు.



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసిన యాడికి టిడిపి మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ యాదవ్



పాల్గొన్న తాడిపత్రి నియోజకవర్గం టిడిపి నాయకులు

## ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

### శ్రీ దత్త పాదుకా క్షేత్రంలో అనఘాష్టమి వ్రతం..

**పామిడి డిసెంబర్ 12:**
ఆధ్యాత్మికతతోనే మానశిక ప్రశాంతత లభిస్తుందని శ్రీశ్రీ గురు దత్త సేవా సమితి సభ్యులు పేర్కొన్నారు. శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ దివ్యానుగ్రహంతో శ్రీ బాల స్వామీజీ ఆదేశాలతో పట్టణంలోని శ్రీ అనఘా ఆత్రేయ దత్త పాదుకా క్షేత్రంలో మార్గశిర అష్టమి శుక్రవారం ప్రధాన అనఘాష్టమి వ్రతాన్ని భక్తులు అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఉదయం మూలవిరాట్ శ్రీ అనఘా లక్ష్మి మాతకు ప్రత్యేక పూజలు అర్చనలు చేపట్టి మహామంగళహారతి గావించి తీర్థప్రసాద వితరణ అనంతరం మద్యాన్నం అన్నదానం చేశారు. సంవత్సరంలో ఒకసారి మార్గశిర మాసంలో చేసుకునే వ్రతమే అనఘాష్టమి వ్రతం అన్నారు. భక్తిశ్రద్దలతో అనఘాష్టమి వ్రతాన్ని ఆచరించిన వారి సంకల్పాలన్నీ నెరవేరుతాయని తెలిపారు. శ్రీ అనఘా లక్ష్మి మాత కృపతో భక్తులు సర్వ ఆపదల నివారణ, కార్యజయాలు, ఆరోగ్యం, శాంతి, ఐశ్వర్యం పొందాలని ఆలయ నిర్వాహకులు ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో శ్రీశ్రీ గురు దత్త సేవా సమితి సభ్యులు ఎం.హెచ్.లక్ష్మినారాయణరెడ్డి, శ్రీరాములు, అర్చకులు అమరేంద్ర, భక్తాదులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



భక్తులకు అన్నదానం చేస్తున్న దృశ్యం



భక్తిశ్రద్దలతో అనఘాష్టమి వ్రతాన్ని ఆచరిస్తున్న భక్తులు

## గుమ్మనూరు ఈశ్వర్‌కు జన్మదిన శుభాకాంక్షలు

### టిడిపి నాయకులు..

**గుత్తి, డిసెంబర్ 12:**
ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్‌కు శుక్రవారం గుత్తి మండలానికి చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ముందస్తు జన్మదిన వేడుకలు తెలియజేశారు. గుత్తి మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కొనకండ్ల సూరి డాక్టర్స్ సెల్ రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ జావిద్ మాజీ వార్డు కౌన్సిలర్ సుంకన్న టైలర్ బాష తోపాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు శుక్రవారం ఆయన ను ఆలూరు లోని ఆయన స్వగృహం నందు కలుసుకొని దృశ్యాలు వాళ్ళు కప్పి పూలదండలతో ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థితికి చేరుకోవడంతోపాటు ఆయువు ఆరోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించినట్లు టిడిపి నాయకుల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



గుమ్మనూరు ఈశ్వర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న టిడిపి నాయకులు



గుమ్మనూరు ఈశ్వర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న ముత్తి మండల టిడిపి నాయకులు

## వాజ్‌పేయి విగ్రహావిష్కరణకు బయలుదేరిన మండల బిజెపి, టిడిపి నాయకులు

**కనేకల్, డిసెంబర్ 12:**
భారత మాజీ ప్రధాని, భారతరత్న, అజాతశత్రువు, రాజకీయ దిశ నిర్దేశకుడు అటల్ బిహారీ వాజ్‌పేయ్ శత జయంతి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మండల బిజెపి మండల టిడిపి అధ్యక్షుడు కురబ తిప్పేస్వామి, టిడిపి నాయకులు ఉప్పర సగర సంఘం అధ్యక్షుడు ఆనంద్ రాజ్ మండల టిడిపి కన్వీనర్ వన్నారెడ్డి తదితర నాయకులు అనంతపురం కు భారీ సంఖ్యలో బయలుదేరారు. బిజెపి తరపున దాదాపు 200 మంది నాయకులు కార్యకర్తలు ప్రజలు అభిమానులు టిడిపి తరపున దాదాపు 100 మంది నాయకులు టిడిపి కార్యకర్తలు వాజ్ పాయ్ అభిమానులు వెళ్లి కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు కురబ తిప్పేస్వామి, మండల టిడిపి నాయకులు కన్వీనర్ వన్నారెడ్డి ఉప్పర సగర%శీ% చైర్మన్ ఆనంద్ రాజ్ మాట్లాడుతూ మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్ పాయ్ అద్భుతమైన నాయకుడిని నాయకుడని తన రాజకీయ చతురతతో భారత దేశ రాజకీయాలకు దశదిశా నిర్దేశం చేసిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన వారసత్వాన్ని అందిపుచ్చుకొని నేటి రాజకీయాలలో తన చతురత తో భారతదేశానికి అత్యుత్తమమైన పరిపాలనతో అభివృద్ధి పదంలో నడుపుతున్న నాయకుడు నరేంద్ర మోడీ జీ అన్నారు. అటల్ బిహారీ వాజ్ పాయ్ విగ్రహాన్న రాష్ట్రంలో ప్రతిష్టించడానికి పూనుకున్న రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు మాధవ్, జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ లు టిడిపి అధ్యక్షుడు సీఎం చంద్రబాబు నాయుడు సహకారంతో అలాంటి అద్భుతమైన వ్యక్తి విగ్రహాలను ప్రతి చోట ఏర్పాటు చేసేందుకు తన వంతుగా సహకరిస్తానని సీఎం మాట ఇచ్చి ఈ కార్యక్రమాల్లో అందరూ కూటమి నాయకులు పాలుపంచుకోవాలని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారన్నారు. రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ఆదేశాల మేరకు మండల టిడిపి నాయకులు ఆనంద్ రాజ్, వన్నారెడ్డి,ఆదర్శ చంద్రశేఖర్ గుప్తా, చెరువు సంఘం అధ్యక్షుడు బిటి రమేష్, మార్కెట్ యార్డ్ చాంద్ బాషా, టిడిపి మండల మాజీ కన్వీనర్ సుదర్శన్,ఆదికేశవ నాయుడు వేలూరి మరియప్ప, శరబన్న గౌడ్, బాయినేని నవీన్, నాగప్ప, టిడిపి పట్టణ అధ్యక్షుడు అనిల్ చౌదరి, నాయకులు వెంకటేష్ చౌదరి, మారేంపల్లి వీరప్ప తదితర టిడిపి నాయకులు, బిజెపి ఉపాధ్యక్షుడు కురవ నాగరాజు కార్యదర్శి క్రాంతి కుమార్ యాదవ్, నేత్రావతి,వన్నూరు స్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




వాజ్‌పేయి విగ్రహానికి భారీ సంఖ్యలో బయలుదేరిన మండల బిజెపి నాయకులు



వాజ్‌పేయి విగ్రహావిష్కరణకు బయలుదేరిన మండల టిడిపి నాయకులు

## ఆనందవల్లి అమ్మవారికి ఘనంగా కుంకుమార్చన


**తాడిపత్రి, డిసెంబర్ 12:**
పట్టణంలోని శ్రీ చింతల వెంకటరమణ స్వామి దేవస్థానంలో వెలిసిన ఆనందవల్లి అమ్మవారికి శుక్రవారం కుంకుమార్చన గావించారు. ఉత్తరఫల్గుని నక్షత్రం సందర్భంగా అమ్మవారికి దీపాలంకరణ సేవ, కుంకుమార్చన కార్యక్రమం చేపట్టారు. శ్రీ చింతల వెంకట రమణ స్వామి దేవస్థానంలో ఆనందవల్లి అమ్మవారు కొలువై ఉన్న లక్ష్మీదేవి రూపం, ఈ అమ్మవారు నిలువెత్తు భంగిమలో ఉండటం ఒక అరుదైన విషయం, ఇక్కడ లక్ష్మీదేవిని ఆనందవల్లిగా పూజిస్తారు. ఆలయంలోని అమ్మవారు లక్ష్మీదేవి రూపంలో ఆనందవల్లిగా పూజలు అందుకుంటున్నారు. చింతల రాయుని ఆలయం ముఖ్యంగా ఆనందవల్లి అమ్మవారి విగ్రహం, రామాయణ శిల్పాలు, చారిత్రక, కళాత్మక ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయి. ఇది విజయనగర శిల్పకళకు ప్రసిద్ధి చెందిన ప్రదేశం.



దీపాలంకరణలో ఆనందవల్లి అమ్మవారు

## హొనకనహాల్ వీఆర్ఏ ప్రసాద్ ఆకస్మిక మృతి

**కనేకల్, డిసెంబర్ 12:**
మండల పరిధిలోని హొనకన హాల్ గ్రామ వీఆర్ఏగా పనిచేస్తున్న ప్రసాద్ శుక్రవారం ఆకస్మిక మృతి చెందారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ తిరుపతిలో తెల్లవారుజామున శుక్రవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రసాద్ ప్రతిపట్ల మండల రెవెన్యూ సిబ్బంది సంతాపం తెలిపారు.



## వైయస్సార్సీపి సోషల్ మీడియా కన్వీనర్‌గా కొత్తపల్లి శివయ్య

**కనేకల్, డిసెంబర్ 12:**
వైయస్సార్సీపి మండల మీడియా కన్వీనర్‌గా కొత్తపల్లి శివయ్యను ఎన్నుకున్నట్లు వైసిపి ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా మీడియా కన్వీనర్ శివయ్య మాట్లాడుతూ మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి అండదండలతో, నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆదేశాల మేరకు కనేకల్ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గా నన్ను ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతున్న అన్నారు. నాపై బాధ్యత ఉంచి కనేకల్ సోషల్ మీడియా బాధ్యతలు అప్పగించినందుకు తన వంతు కృషిచేసి పార్టీకి తోడ్పడుతానని శివయ్య అన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్ ఎమ్ ఎల్ ఎఫ్ నరిసింహ

## ప్రకృతి వ్యవసాయ సాగుపై అవగాహన

**ఎల్ఎన్ పేట, డిసెంబర్ 12:**
మండలం లోని దబ్బపాడు గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో కిచెన్ గార్డెన్ ఏటీఎం మోడల్ వేయించడం జరిగిందని ఎమ్ ఎమ్ ఎల్ ఎఫ్. నరసింహ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ సాగు చేపట్టతున్న రైతులు పంటపొలాల్లో వేయించే మోడల్ పై ఐసిఆర్పీలు ,టిఐసిఆర్పీల కు పలు సూచనలు, సలహాలు అందజేశారు. రైతులకు ప్రకృతి వ్యవసాయ సాగు లాబాదాయకం మని వీటి పై అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి లలిత, డిజిటల్ ఈశ్వర్ ,ఐ సి ఆర్ పి.సంతోషిణి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**బద్వేల్, డిసెంబర్ 12:**
మండలంలోని 33/11 కెవి సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా పరిధిలోని శ్రీనివాసపురం, గానుగపెంట, పి. పి. కుంటలో శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.కుళాయ్యప్ప, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి. శివ కుమార్ తెలియచేసారు. వినియోగదారులు ఈ అసౌకర్యానికి సహకరించాలని వారు కోరారు.



## 3 రోజెస్..వెబ్ సీరీస్ రెండో సీజన్ రెడీ




తెలుగు ఓటీటీ ఎ÷-లాట్‌ఫామ్ 'ఆహా' లో సూపర్ హిట్ అయిన '3 రోజెస్' వెబ్ సిరీస్ ఇప్పుడు రెండవ సీజన్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా సీజన్ 2 ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. మొదటి సీజన్‌లో ఇషా రెబ్బా, పాయల్ రాజ్‌పుత్, పూర్ణ ప్రధాన పాత్రల్లో నటించగా.. ఈ సీజన్ 2లో ఇషా రెబ్బాతో పాటు రాశీ సింగ్ మరియు కుషిత కల్లపు కొత్త 'రోజెస్'గా కనిపించనున్నారు. కమెడియన్ వైవా హర్షతో పాటు సత్య కూడా నవ్వులు పూయించడానికి రెడీగా ఉన్నారు. ఎస్.కె.ఎన్ నిర్మాణంలో, కిరణ్ కారవల్ల దర్శకత్వంలో రూపొందిన ఈ సిరీస్ డిసెంబర్ 13 నుంచి ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. ప్రస్తుతం వైరల్‌గా మారిన ఈ ట్రైలర్‌ను మీరు కూడా చూసేయండి. ఈ వెబ్ సిరీస్‌కు కిరణ్ కె కరవళ్ళ దర్శకత్వం వహిస్తుండగా.. ఎస్కేఎన్ నిర్మిస్తున్నాడు.

## వారణాసి తర్వాత వంగా డైరెక్షన్‌లో మహేష్

సూపర్ స్టార్ కృష్ణ నట వారసుడిగా టాలీవుడ్‌లో అడుగుపెట్టిన మహేష్ బాబు, తొలి సినిమాతోనే తండ్రికి తగ్గ తనయుడిగా గుర్తింపు పొందాడు. ప్రస్తుతం తెలుగు ఇండస్ట్రీలో ఉన్న అగ్రశ్రేణి స్టార్స్‌లో ఒకరిగా తన స్థానం పటిష్టం చేసుకున్నాడు మహేష్. ఇప్పుడు రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ వరల్డ్ సినిమా 'వారణాసి'తో ప్రపంచవ్యాప్తంగా తన సత్తా చూపించేందుకు సన్నద్ధమవుతున్నారు.. 'వారణాసి'తో వచ్చే ఇమేజ్‌ను నిలబెట్టుకోవడానికి తన తదుపరి కెరీర్ ఎ÷-లాన్‌ను మహేష్ అత్యంత జాగ్రత్తగా రూపొందిస్తున్నాడు. బాలీవుడ్ నుంచి పలువురు టాప్ డైరెక్టర్లు మహేష్ కోసం కథలు సిద్ధం చేసినప్పటికీ, ప్రస్తుతం ఆయన ఎవరి కథనూ వినట్లేదని తెలిసింది. ఇదిలా ఉండగా, ఒకప్పుడు సందీప్ రెడ్డి వంగా ? మహేష్ బాబు కాంబినేషన్‌లో వస్తుందని అనుకున్నా కూడా ఆ సినిమా అనుకోని కారణాల వల్ల ఆగిపోయింది. అయితే ఇప్పుడు ఆ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అయ్యే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. ప్రభాస్‌తో స్పిరిట్ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్న సందీప్ రెడ్డి వంగా, మహేష్ కోసం గతంలో చెప్పిన కథను మళ్లీ తీసుకొచ్చినట్లు సమాచారం. మహేష్ ,ఆయన భార్య నమ్రత కలిసి ఆ కథను పూర్తిగా చర్చించి, మహేష్ ఇమేజ్‌కి ఇది బాగా సరిపోతుందని భావించినట్టు తెలుస్తోంది. దీంతో సందీప్‌ను పిలిపించి సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్ నడుస్తోంది. అయితే ఈ విషయంపై అధికారిక ప్రకటన రావడానికి ఇంకా



## సర్జికల్ స్ట్రైక్స్.. బాలయ్య శివతాండవం




బాలకృష్ణకథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో వచ్చిన 'అఖండ' ఎంతటి ఘన విజయాన్ని సాధించిందో అందరికీ తెలిసిందే. అఘోరగా బాలకృష్ణ నటన, తమన్ సంగీతం, బోయపాటి టేకింగ్ సినిమాను విజయ పథంలో నడిపాయి. ఆ చిత్రానికి కొనసాగింపుగా ఇప్పుడు 'అఖండ2: తాండవం' అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చారు. టిబెట్ సరిహద్దుల్లో మొదలయ్యే కథ ఇది. శత్రుదేశమైన చైనాకు చెందిన ఆర్మీ అధికారులు మన భారతీయుల నమ్మకాల్ని దెబ్బకొట్టాలని కుంభమేళాని లక్ష్యంగా చేసుకుని బయోవార్‌కి దిగుతారు. వాళ్లు తలపెట్టిన కుట్రతో కుంభమేళాలో పవిత్రస్నానం చేసిన చాలామంది కొన్ని నిమిషాల వ్యవధిలోనే అపస్మారక స్థితికి చేరుకుంటుంటారు. అందుకు విరుగుడుగా డీఆర్‌డీవోలో శాస్త్రవేత్తలు యాంటీ డాట్ వాక్సిన్‌ని కనిపెడతారు. అది తెలుసుకున్న శత్రువులు ల్యాబ్‌ని నాశనం చేసి, శాస్త్రవేత్తలందరినీ చంపేస్తారు. ఆ బృందంలో ఉన్న యువ శాస్త్రవేత్త జనని (హర్షాలీ మల్హోత్రా) ఒక్కరే వ్యాక్సిన్‌తో బయటపడుతుంది. అది పసిగట్టిన శత్రవులు ఆమెని వెంటాడతారు. ఆమెని రక్షించేందుకు రుద్ర సికిందర్ అఘోరా (బాలకృష్ణ) రంగంలోకి దిగుతాడు. జనని ఆపదలో ఉన్న విషయం అఘోరాకి ఎలా తెలిసింది? శత్రువుల్ని అఘోరా ఎలా ఎదిరించి, భారతదేశం, సనాతన హైందవ ధర్మం గొప్పతనాన్ని
ఎలా చాటి చెప్పారు? జననికీ, అనంతపురం ఎమ్మెల్యే బాల మురళీకృష్ణ (బాలకృష్ణ)కీ సంబంధం ఏమిటి? తదితర విషయాల్ని తెరపై చూసి తెలుసుకోవల్సిందే. ఈసారి కథని సరిహద్దులు దాటించారు దర్శకుడు బోయపాటి శ్రీను. అఘోరా పాత్రకు మరింత డోస్ పెంచి బాలకృష్ణతో సర్జికల్ స్ట్రైక్ చేయించారు. సనాతన ధర్మం, భారతీయుల నమ్మకాలు, వేదజ్ఞానాల గొప్పతనాన్ని అఘోరా పాత్రలోని బాలకృష్ణతో చెప్పిస్తూ సినిమాని నడిపించారు. మాస్ హీరోల్ని చూపించడంలో బోయపాటి శైలే వేరు. ఆయనకు బాలకృష్ణ తోడయ్యారంటే ఇక వెనక్కి తిరిగి చూసుకోరు. శివుడు పూనిన అఖండ పాత్ర కావడంతో బోయపాటి శ్రీను తనలోని మాస్ ఎలివేషన్లు మరింత పదునెక్కాయి. అయినా అక్కడ అఖండ పాత్ర కావడంతో నమ్మాల్సిందే అన్నట్టుగా ఉంటాయి ఆ సన్నివేశాలు. ఒకపక్క యాక్షన్... మరోవైపు పదునైన సంభాషణలతో సినిమాని నడిపించిన తీరు మెప్పిస్తుంది. అభిమానులకైతే థియేటర్లలో పూనకాలే. అంచనాలకి ఏమాత్రం తీసిపోకుండా సాగే సినిమా ఇది. అఖండ రీక్యాప్‌తో ఈ సినిమా మొదలవుతుంది. అక్కడి నుంచి టిబెట్ సరిహద్దుల దగ్గర సంఘర్షణ.. దేవుడిపై భారతీయులకు ఉండే నమ్మకంపైన దెబ్బ కొట్టాలని శత్రుదేశమైన చైనా పన్నాగం పన్నడం కోసం ఎలాంటి వ్యూహాల్ని రచించారు అన్నది సినిమాలో కీలకం. దీంతో ఎక్కువశాతం 'అఖండ' టెంప్లేట్‌లోనే సాగుతుంది. తొలి భాగంలో ఫ్యాక్షనిస్టులపై యుద్ధం చేస్తాడు మరో బాలకృష్ణ. ఇందులోనేమో మత్తు మందుల్ని సరఫరా చేసే అంతర్రాష్ట్ర ముఠాపై సమర శంఖం పూరిస్తాడు. బాలమురళీకృష్ణ పరిచయ సన్నివేశాలు, ఎలివేషన్లు మాస్ ప్రేక్షకులకు పండగే. ఆ తర్వాత సన్నివేశాలే కాస్త సాగదీతగా అనిపిస్తాయి. విరామానికి ముందు ఎపిసోడ్‌తో సినిమా మళ్లీ గాడిలో పడుతుంది. అఘోరా ప్రవేశంతో థియేటర్ దద్దరిల్లిపోతుంది. ప్రథమార్ధంతో పోలిస్తే ద్వితీయార్ధం మరింత హైలైట్. బాలయ్య అసలు సిసలు తాండవం విరామం తర్వాతే మొదలు పెడతాడు. అఘోరా పాత్రలోని రెండు కోణాలూ తెరపై కనిపించి ప్రేక్షకుల్ని అలరిస్తాయి. తాంత్రికుడైన నేత్ర ఎపిసోడ్ మొదలుకొని హనుమాన్, శివుడు ఎపిసోడ్స్ సహా తల్లి సెంటిమెంట్, దేశభక్తి, హైందవధర్మం నేపథ్యం వరకూ దాదాపుగా ప్రతీ సన్నివేశం రోమాంచితమే. ముఖ్యంగా తల్లి దగ్గర సన్నివేశాల్లో మలుపు భక్తిని, భావోద్వేగాల్ని పంచుతుంది. సర్జికల్ స్ట్రైక్ అంటూ సరిహద్దుల్లో శత్రుసైన్యంతో తలపడే సన్నివేశాలు, వేదభూమి అయిన భారతదేశం గొప్పతనం గురించి చెప్పే సన్నివేశాలు సినిమాకి ప్రధానబలం.

## దురంధర్ మూవీ సూపర్.. అల్లు అర్జున్




బాలీవుడ్‌లో కలెక్షన్ల వర్షం కురిపిస్తున్న 'ధురంధర్' సినిమాపై ప్రశంసల వర్షం కురిపించాడు అగ్ర కథానాయకుడు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ . తాజాగా ఈ సినిమాను వీక్షించిన బన్నీ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. ఇప్పుడే 'ధురంధర్' సినిమా చూశాను. అత్యుత్తమ నటన, అద్భుతమైన సాంకేతిక అంశాలు, అద్భుతమైన సౌండ్‌ట్రాక్‌లతో కూడిన అద్భుతమైన చిత్రం ఇది. నా సోదరుడు రణ్‌వీర్ సింగ్ తన నటనతో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. సినిమా మొత్తానికే హైలైట్‌గా నిలిచాడు. అలాగే అక్షయ్ ఖన్నా పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉంది. సంజయ్ దత్, ఆర్. మాధవన్, అర్జున్ రాంపాల్ తమ తమ పాత్రల్లో జీవించారు అని చెప్పవచ్చు. అలాగే హీరోయిన్ సారా అర్జున్ నటన కూడా ఆకట్టుకునేలా ఉంది. ఈ సినిమాను నిర్మించిన సాంకేతిక నిపుణులు, నటీనటులు, సిబ్బంది, జ్యోతి దేశ్‌పాండే, జియో స్టూడియోస్‌కు నా అభినందనలు. అలాగే అన్నిటికంటే ముఖ్యంగా? ఈ చిత్రానికి కెప్టెన్, అద్భుతమైన ఫిల్మ్ మేకర్ ఆదిత్య ధర్. మీరు పూర్తి పట్టుదలతో ఒక గొప్ప దర్శకుడిగా ఈ సినిమాను విజయవంతంగా రూపొందించారు. నాకు సినిమా చాలా నచ్చింది! అందరూ తప్పకుండా ఈ సినిమా చూడండి అని అల్లు అర్జున్ రాసుకోచ్చాడు.


## అఖండ-2 కు హైకోర్టులో ఊరట

'అఖండ 2' నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ కు తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో ఊరట దక్కింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులపై డివిజన్ బెంచ్ స్టే విధించింది. సింగిల్ బెంచ్ ఉత్తర్వులపై ఈ నెల 14 వరకూ డివిజన్ బెంచ్ స్టే ఇస్తూ.. తదుపరి విచారణను ఈ నెల 15కు వాయిదా వేసింది. బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'అఖండ2: తాండవం'. తెలంగాణలో ఈ మూవీ టికెట్ ధరల పెంపు, ముందస్తు ప్రీమియర్‌లపై గురువారం హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీన్ని విచారించిన కోర్టు ప్రీమియర్ రద్దుతో పాటు, టికెట్ ధరలను పెంచకూడదంటూ ఆదేశాలు జారీ చేసింది. దీనిపై చిత్ర నిర్మాణ సంస్థ డివిజన్‌కు అప్పీల్ చేసుకుంది.

----

అఖండ విడుదలతో థియేటర్ల వద్ద సందడి

బాలకృష్ణ సినిమా వచ్చిందంటే థియేటర్‌లలో పండగ వాతావరణం నెలకొంటుంది. ఆయన హీరోగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన 'అఖండ2: తాండవం' శుక్రవారం ప్రేక్షకుల ముందుకువచ్చి అలరిస్తోంది. వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'అఖండ'కు సీక్వెల్‌గా రూపొందిన ఈ సినిమాలో బాలకృష్ణ తన నటనతో ఆకట్టుకుంటున్నారు. థియేటర్‌ల వద్ద అభిమానులు సందడి చేస్తున్నారు. ప్రస్తుతం ఆ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో సోషల్ మీడియాలో 'అఖండ 2' హ్యాష్‌ట్యాగ్ ట్రెండ్ అవుతోంది. మరోవైపు ఈ సినిమా చివర్లో 'అఖండ 3' కూడా ఉన్నట్లు చిత్రబృందం హింట్ ఇచ్చింది. 'జై అఖండ' పేరుతో మూడో భాగం రానున్నట్లు టైటిల్స్ వేయడంతో ఫ్యాన్స్ ఖుష్ అవుతున్నారు.



Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.